# రామాయణం

## బాలకాండ

సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. రామాయణ గాధను సంక్షిప్తంగా వాల్మీకికి వినిపించాడు నారదుడు.
2. వాల్మీకీ  గంగానది సమీపాన గల తమసానదికి స్నానం చేయడానికి బయల్దేరాడు.
3. స్నానానికి నదిలోకి దిగిన వాల్మీకి  చుట్టూవున్న ప్రకృతి అందాలకు పరవశిస్తున్నాడు.
4. ఒక వేటగాడు క్రూరబాణంతో చెట్టుమీద వున్న క్రౌంఛ పక్షుల జంటలో మగపక్షిని నేలకూల్చాడు.
5. వాల్మీకి నోటి వెంట అప్రయత్నంగా మానిషాద ప్రతిష్టాంత్వ ....... అనే శ్లోకం వెలువడింది.
6. వాల్మీకి ఆలోచనలో ఉండగా సృష్టికర్త అయిన బ్రహ్మ వాల్మీకిని చూడడానికి ఆశ్రమానికి వచ్చాడు.
7. బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు వాల్మీకి మహర్షి.
8. కోసల దేశాన్ని దశరథ మహారాజు పరిపాలిస్తున్నాడు.
9. సంతాన ప్రాప్తికోసం అశ్వమేధయాగం చేయాలన్న ఆలోచన దశరథ మహారాజుకు కలిగింది.
10. మంత్రీ సారథీ అయిన సుమంత్రుడు ఈ యాగానికి ఋష్యశృంగ మహర్షిని ఆహ్వానిస్తే ఫలవంతమవుతుందని సూచించాడు.
11. దశరథుని అభ్యర్థనను మన్నించిన ఋష్యశృంగుడు పుత్రకామేష్టి అనే యాగాన్ని ప్రారంభించాడు.
12. బ్రహ్మ దేవతలతో మానవుని చేతిలోనే రావణుని మరణం ఉందని అన్నాడు.
13. వరగర్వం చేత కన్నూ మిన్నూ గానక ప్రవర్తిస్తున్న రావణుణ్ణి సంహరించడానికి మానవుడిగా అవతరించమని దేవతలు అభ్యర్థించారు.
14. దశరథుడు పుత్రకామేష్టి చేసినప్పుడు యజ్ఞకుండం నుంచి గొప్ప తేజస్సుతో కూడిన ఒక దివ్య పురుషుడు ఆవిర్భవించి పాయసమున్న పాత్రను అందించాడు.
15. దివ్యపాయసాన్ని తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచాడు.
16. రామలక్ష్మణ భరత శతృఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.
17. విశ్వామిత్రుడు దశరథునితో తాను వచ్చిన పనిని తెలుపుతానన్నాడు.
18. విశ్వామిత్రుడు తాను చేపట్టిన యాగరక్షణ కోసం శ్రీరాముడిని తన వెంట పంపమని దశరథుడిని అడుగుతాడు.
19. మారీచ, సుబాహులు రావణుని చేత ప్రేరితులై యజ్ఞాలకు విఘ్నాలను కలిగిస్తున్నారని విశ్వామిత్రుడు దశరథునికి చెప్పాడు.
20. దశరథుడు రాముడ్ని పంపను అనడంతో విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.
21. వశిష్ఠ మహర్షి ఇచ్చిన మాట నిలబెట్టుకోమని దశరథునికి హితవు పలికాడు.
22. విశ్వామిత్రుని వెంట ధనుర్ధారి అయి రాముడు నడుస్తుండగా లక్ష్మణుడు అనుసరిస్తున్నాడు.
23. విశ్వామిత్ర మహర్షి రామలక్ష్మణులకు బల, అతిబల  విద్యలను ఉపదేశించాడు.
24. దుష్టురాలైన తాటకను వధించమని రాముడితో విశ్వామిత్రుడు అన్నాడు.
25. రాముడు శబ్దవేధి విద్యను ప్రదర్శిస్తూ బాణప్రయోగం చేసి క్షణకాలంలో తాటకను నేలకూల్చాడు.
26. రామలక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు యజ్ఞభూమి అయిన సిద్ధాశ్రమం చేరుకున్నాడు.
27. యజ్ఞాన్ని నాశనం చేయడానికి అనుచరులతో వచ్చిన మారీచ సుబాహుల  భరతం పట్టాడు రాముడు.
28. రాముని కోరిక మేరకు తమ వంశ పుట్టుపూర్వోత్తరాలను వివరించాడు విశ్వామిత్రుడు.
29. భగీరథుడు తమ పితరులైన సగర పుత్రులకు ఉత్తమ గతులు కల్పించడానికి ఆకాశంలోని గంగానదిని

భూలోకానికి తెచ్చాడు.

30. అహల్య అపరాధం చేసిందని భావించి గౌతముడు వేల సంవత్సరాలు ఈ ఆశ్రమంలోనే బూడిదలో పడి ఉండమని ఆమెను శపించాడు.
31. రామా గౌతమాశ్రమంలో కాలుమోపి అహల్యకు శాపవిముక్తి కలిగించు అని విశ్వామిత్రుడు ఆజ్ఞాపించాడు.
32. రాముడు గౌతముడు, అహల్యల సత్కారాలందుకొని విశ్వామిత్రుని వెంట లక్ష్మణ సహితుడై మిథిలా నగరానికి బయలుదేరాడు.
33. విశ్వామిత్రుని ఆదేశంతో జనకుడు తన దగ్గరున్న శివధనుస్సు చరిత్రను రామలక్ష్మణులకు వివరించాడు.
34. శివధనుస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త అని దశరథుడు అన్నాడు.
35. విశ్వామిత్ర మహర్షి అనుమతితో ధనుస్సు మధ్యభాగాన్ని అవలీలగా పట్టుకున్నాడు రాముడు.
36. పిడుగుపాటులా భయంకర శబ్దాన్ని చేస్తూ విల్లు ఫెళ్ళున విరవగానే విశ్వామిత్రుడు, జనకుడు, రామలక్ష్మణులు తప్ప మిగతావారంతా మూర్ఛపోయారు.
37. ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించాడు.
38. బంధుమిత్ర సమేతంగా దశరథుడు అయోధ్యకు బయలుదేరగానే పరశురాముడు వీళ్ళకు ఎదురు వచ్చాడు.
39. పరుశురాముడు శ్రీరామునితో తన దగ్గరున్న వైష్ణవ ధనుస్సునెక్కుపెట్టమని సవాలు విసిరాడు.
40. రాముడు అవలీలగా వైష్ణవ ధనుస్సును ఎక్కుపెట్టగానే పరుశురాముడు ఓటమినంగీకరించి వెంటనే మహేంద్ర పర్వతానికి వెళ్ళిపోయాడు.

## పాత్రస్వభావాలు

1. దశరథుడు –

- దశరథుడు కోసల దేశాన్ని పాలించేవాడు.
- సూర్యవంశానికి చెందినవాడు.
- దేవతల పక్షాన రాక్షసులతో యుద్ధం చేసినవాడు.
- పుత్రకామేష్ఠి యాగం చేసి నలుగురు కుమారులను పొందాడు.
- కైకేయి చెప్పిందని రాముడిని అడవులకు పంపించినవాడు.
- చివరకు పుత్ర వియోగంతో మరణించినవాడు.

2. విశ్వామిత్రుడు –

- విశ్వామిత్రుడు గొప్ప ఋషి, మహా తపశ్శాలి.
- యాగరక్షణ కోసం రామలక్ష్మణులను తన వెంట తీసుకువెళ్ళినవాడు.
- రాముని చేత అహల్యకు శాపవిమోచనం కలిగించినవాడు.
- రామునికి తమ వంశ చరిత్రను వివరించినవాడు.
- రామలక్ష్మణులకు బల, అతిబల విద్యలను బోధించినవాడు.
- సీతారాముల వివాహానికి కారణమైనవాడు.

3. లక్ష్మణుడు –

- రామాయణంలో లక్ష్మణుని పాత్ర ఆదర్శవంతమైనది.
- రామునితో పాటు అరణ్యవాసానికి బయలుదేరినవాడు.

- అన్న సేవకు తన జీవితాన్ని అంకితం చేసినవాడు.
- వదిన అయిన సీతను తల్లిగా భావించి గౌరవించినవాడు.
- కష్ట సమయాలలో రామునికి ప్రతీక్షణం ధైర్యం చెప్పినవాడు.
- రామ, రావణ యుద్ధంలో రామునికి అండగా నిలిచినవాడు.

4. శ్రీరాముడు –

- శ్రీరాముడు దశరథుని, కౌసల్యల కుమారుడు.
- సద్గుణ రాశి సంపన్నుడు.
- తల్లిదండ్రుల పట్ల, తమ్ముల పట్ల అపారమైన ప్రేమాభిమానాలు కలిగినవాడు.
- కాలాన్ని వృథా చేయకుండా జ్ఞానాన్ని పొందినవాడు.
- ఒకే భార్య, ఒకే మాట, ఒకే బాణం అన్న నియమం కలిగినవాడు.
- ప్రజల పట్ల వాత్సల్యం కలిగినవాడు.
- సీతను అపహరించిన రావణుని సంహరించినవాడు.

5. సీత –

- ఈమె జనకమహారాజు కుమార్తె.
- శివధనుస్సును విరచిన రాముని వివాహం చేసుకున్నది.
- మహా పతివ్రత.
- అన్ని సుఖాలను వదులుకుని రాముని వెంట అరణ్యాలకు వెళ్ళినది.
- రావణుని అపహరణకు గురైనది.
- రాముని అగ్ని పరీక్షలో పునీతురాలైనది.
- స్త్రీలందరికీ ఆదర్శవంతంగా నిలిచినది.

6. భరతుడు –

- దశరథుని, కైకేయిల కుమారుడు. రాముని సోదరుడు.
- రాముని అరణ్యవాసానికి కారణమైన తల్లిని దూషించినవాడు.
- రాముని పాదుకలతో రాజ్యపాలన చేసినవాడు.
- రాజ్యకాంక్ష లేనివాడు.
- అన్నను వెతుకుతూ అరణ్యాలకు వెళ్ళినవాడు.
- 14 సంవత్సరాల తరువాత రాముని దర్శనం కాకపోతే అగ్ని ప్రవేశం చేస్తానని చెప్పినవాడు.

7. వాల్మీకి –

- వాల్మీకి మునిశ్రేష్ఠుడు.
- మొదట దొంగగా ఉన్నవాడు మునుల మాటలతో మహా జ్ఞాని అయ్యాడు.
- వేటగాడి బాణంతో నేలకూలిన క్రౌంచ పక్షిని చూసి విలవిలలాడిపోయాడు.

- ఆ బాధతో ఒక శ్లోకాన్ని చెప్పినవాడు.
- బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు పూనుకున్నవాడు.

8. జనకుడు –

- జనకుడు మిథిలానగరానికి ప్రభువు.
- భూమి దున్నుతుండగా నాగేటిచాలున దొరికిన సీతాదేవిని అల్లారుముద్దుగా పెంచినవాడు.
- తరతరాలుగా వస్తున్న శివధనుస్సును రక్షిస్తున్నవాడు.
- శివధనుస్సును ఎక్కుపెట్టినవాడికి తన కూతురునిచ్చి వివాహం జరిపిస్తానన్నవాడు.
- ఇచ్చిన మాట ప్రకారం శ్రీరామునికి తన కూతురునిచ్చి వివాహం జరిపించినవాడు.
- గురుభక్తి, సోదరప్రేమ కలిగినవాడు.

9. జనకమహారాజు –

- జనకమహారాజు మిథిలా నగరానికి ప్రభువు.
- వంశపారంపర్యంగా వస్తున్న శివధనుస్సును ఎక్కుపెట్టగల పరాక్రమవంతుడికితన సీతను ఇస్తానని స్వయం వరాన్ని ప్రకటించాడు.
- ఇచ్చిన మాట ప్రకారం ధనుస్సునువిరిచిన రామునికి సీతనిచ్చి వివాహం జరిపించాడు.

10. భగీరథుడు –

- ఇతడు సూర్యవంశపురాజు.. దిలీపుని కుమారుడు.
- పితరులైన సగర పుత్రులకు ఉత్తమగతులు కల్పించడం కోసం ఆకాశంలో ఉన్న గంగానదిని భూలోకానికి దింపిన మహనీయుడు.
- గంగను తీసుకు రావడం కోసం ఎన్నో సార్లు తపస్సు చేసిన గొప్ప పట్టుదల కలిగిన వ్యక్తి.
- ఇతని వంశానికి చెందినవాడే శ్రీరాముడు

11. పరశురాముడు –

- ఇతడు రేణుకాదేవి, జమదగ్ని మహర్షుల కుమారుడు.
- పరశురాముడు 21 సార్లు భూప్రదక్షిణం చేసిఎంతోమంది రాజులను చంపాడు.
- రాముని వివాహం జరిగిన తరువాతతన దగ్గర ఉన్న వైష్ణవ ధనుస్సునుఎక్కుపెట్టమని సవాలు విసిరాడు.
- రాముడు అవలీలగా ఎక్కుపెట్టడంతో తన ఓటమిని అంగీకరించి తపస్సుకు వెళ్ళిపోయాడు.

12. సీత –

- రామాయణంలో సీత పాత్ర ప్రధానమైనది.
- తన భర్త కోసం అన్ని సుఖాలను వదులుకుని అరణ్యాలకు వెళ్ళిన త్యాగమూర్తి.
- రావణుడు ఎంత భయపెట్టినా,ఎన్ని కుయుక్తులు పన్నినా ధైర్యాన్ని విడువలేదు.
- రాముడు తననుఅనుమానించి కాదనప్పుడు కూడా అగ్ని పరీక్ష సిద్ధపడింది.

## సన్నివేశం ద్వారా గ్రహించుట

1. ఒక పక్షిని చంపిన నీవు శాశ్వతంగా అపకీర్తి పాలగుదువు అన్న వాల్మీకి మాటలను బట్టి నీవు ఏమి గ్రహించావు ?

జ. వాల్మీకి మహర్షి తమసానదికి స్నానానికి వెళ్ళాడు.

- అక్కడ రెండు క్రౌంచ పక్షుల అనురాగం ఆయనకు ముచ్చట గొలుపుతుంది.
- ఇంతలో వేటగాడు ఒక మగ పక్షిని నేలకూల్చాడు.
- ఆ ఎడబాటు తట్టుకోలేక ఆడపక్షి తల్లడిల్లింది.
- దానితో వాల్మీకి మహర్షి వేటగాడిని శపించే సందర్భంలోనిది.
- దీనిని బట్టి వాల్మీకి మహర్షి హృదయం సున్నిత మైనదని గ్రహించాను.
- ఆయన కోపంతో అన్న మాటలు శ్లోకంలా వెలువడ్డాయని గ్రహించాను.
- ఆ మాటలే రామాయణ రచనకు కారణమయ్యాయని గ్రహించాను.

5. 'గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిదేమిటి? శిష్యుడు పొందలేనిదేమిటి? ' అన్న వాక్యాలను బట్టి మీరేమి గ్రహించారు?

జ. యాగ రక్షణార్థము రామలక్ష్మణులు విశ్వామిత్రునితో కలిసి బయలుదేరి వెళ్ళారు.

- ఆ సమయంలో విశ్వామిత్రుని ఆదేశం మేరకు తాటకిని వధించాడు.
- ఆనందించిన విశ్వామిత్రుడు రాముని అనుగ్రహించుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి రాముడు గురువు అనుగ్రహాన్ని పొందాడని గ్రహించాను.
- గురువు అనుగ్రహిస్తే శిష్యునికి మేలు కలుగుతుందని గ్రహించాను.
- విశ్వామిత్రుడు గొప్పగురువు. రాముడు ఉత్తమ శిష్యుడు అని గ్రహించాను.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. రాముడు శివధనుర్భంగం చేసిన విధానాన్ని రాయండి.**
**(లేదా) సీతారాముల కళ్యాణం జరిగిన విధానం రాయండి.**

జ.

- విశ్వామిత్రుడు రామలక్ష్మణులను మిథిలానగరానికి తీసుకువెళ్ళాడు.
- జనకుడు తన దగ్గరున్న శివధనుస్సును చూపి, దాని చరిత్రను వివరించాడు.
- శివధనుస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త అని జనకుడు చెప్పాడు.
- శివధనుస్సును ఎక్కుపెట్టడంలో ఎంతోమంది రాజులు విఫలమయ్యారని కూడా చెప్పాడు.
- విశ్వామిత్రుని ఆజ్ఞతో జనకుడు శివధనుస్సును తెప్పించాడు.
- రాముడు విశ్వామిత్రుని అనుమతి తీసుకుని ధనుస్సును అవలీలగా ఎత్తి పట్టుకున్నాడు.
- రాముడు వింటినారిని సంధించి అల్లెత్రాడును లాగగానే ధనుస్సు ఫెళ్ళున విరిగింది.
- ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించాడు.

**2. దశరథుడు సంతానం పొందిన విధానాన్ని వివరించండి? (లేదా) రామ,లక్ష్మణ,భరత, శత్రుఘ్నులు జన్మించిన విధానాన్ని తెలపండి?**

జ.

- దశరథుడు కోసల దేశాన్ని పరిపాలిస్తున్నాడు. ఇతను సూర్యవంశానికి చెందినవాడు.
- సంతాన ప్రాప్తి కోసం అశ్వమేథయాగం చేయాలన్న ఆలోచన దశరథునికి కలిగింది.
- ఋష్యశృంగ మహర్షి అశ్వమేథయాగాన్ని మూడు రోజుల పాటు నిర్వహించారు.
- పుత్రప్రాప్తి కోసం ఋష్యశృంగుడు చెప్పిన "పుత్రకామేష్ఠి" యాగాన్ని దశరథుడు ప్రారంభించాడు.
- యజ్ఞకుండం నుంచి ఒక దివ్యపురుషుడు ఆవిర్భవించాడు.
- పాయసమున్న బంగారు పాత్రను దశరథునికి అందించాడు.
- ఆ పాయసాన్ని దశరథుడు తన ముగ్గురు భార్యలకు పంచాడు.
- కౌసల్యకు రాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు.

**3. రామాయణాన్ని ఎందుకు చదవాలి? (లేదా) భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవు ఎలా చెప్పగలవు?**

జ)

- ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణం.
- వాల్మీకి మహర్షి దీనిని రచించి "ఆదికవి"గా కీర్తి పొందాడు.
- రామాయణం మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం.
- అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి, స్నేహబంధం, ఇలా జీవితంలోని భాగాలను ఎన్నింటినో రామాయణం పట్టిచూపిస్తుంది.
- రామాయణాన్ని చదవడమంటే జీవితాన్న చదవడమే.
- ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనిషిగా ఎలా ఎదగాలో రామాయణం నేర్పుతుంది.
- రామాయణం చిన్న చిన్న పాత్రల ద్వారా ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది.
- రాముని వంటి ఆదర్శ మూర్తి, రామాయణం వంటి ఆదర్శ కావ్యం మరేది లేదు.
- మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది.
- ఇన్ని విశిష్ట లక్షణాలున్న రామాయణం భారతీయ జీవన విధానానికి మార్గదర్శకం అని చెప్పవచ్చు.

**4. వాల్మీకి మహర్షి రామాయణం రచనకు శ్రీకారం చుట్టిన విధానాన్ని గురించి తెలపండి.**

జ)

- వాల్మీకి విశిష్ట గుణాలు కలిగిన వ్యక్తి.
- రామాయణం గాథను సంక్షిప్తంగా నారదుడు వాల్మీకికి వినిపించాడు.

- ఒకనాడు గంగానది సమీపాన గల తమసానదికి స్నానం చేయడానికి బయలుదేరాడు.
- సమీపంలో ఒక చెట్టు కొమ్మ పైన క్రౌంచపక్షుల జంటను చూశాడు.
- ఆ పక్షుల అనురాగం ముచ్చట గొలుపుతుంది.ఇంతలో ఒక వేటగాడు క్రూరబాణంతో మగపక్షిని నేలకూల్చాడు.
- ఆ ఎడబాటును తట్టుకోలేక ఆడ పక్షి తల్లడిల్లిపోయింది.
- హృదయ విదారకమైన ఆ దృశ్యాన్ని చూసిన వాల్మీకి మనసులో కరుణ రసం జాలువారింది.
- వెంటనే వాల్మీకి నోటి వెంట ఛందోబద్ధమైన శ్లోకం వచ్చింది.
- ఇంతలో బ్రహ్మ వాల్మీకిఆశ్రమానికి వచ్చాడు.
- బ్రహ్మ ఆ అనుష్టుప్ ఛందస్సులోనే శ్రీరామ చరిత్రను రాయుమని ఆదేశించాడు.
- ఇలా బ్రహ్మ ఆదేశానుసారం వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు.

**5. విశ్వామిత్రుని వెంట వెళ్ళిన రామలక్ష్మణులు యాగరక్షణ చేసిన విధానాన్ని వివరించండి.**

- దశరథుడు అంగీకరించడంతో రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట నడుస్తున్నారు.
- విశ్వామిత్రుడు దారిలో రామలక్ష్మణులకు " బల, అతిబల" అనే విద్యలను ఉపదేశించాడు.
- వారు మలద, కరూశ అనే జనపదాలకు చేరుకున్నారు.
- ఈ ప్రాంతాలను తాటక అనే రాక్షసి, ఆమె కుమారుడు మారీచుడు అతలాకుతలం చేస్తున్నారు.
- దుష్టురాలైన తాటకను వధించమని విశ్వామిత్రుడు రామునితో అన్నాడు.
- రాముడు స్త్రీ కదా అని మొదట అనుమానించినా విశ్వామిత్రుడు చెప్పగానే బాణప్రయోగం చేశాడు.
- క్షణకాలంలో తాటక నేలపై బడి ప్రాణాలను వదిలింది.
- అందుకు సంతోషించిన విశ్వామిత్రుడు రామునికి ఎన్నో దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు.
- రామలక్ష్మణులతో కలిసి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమం చేరుకున్నారు.రామలక్ష్మణులు కంటి మీద కునుకు లేకుండా యజ్ఞాన్ని కాపాడుతున్నారు.
- చివరి రోజు ఉన్నట్టుండి మారీచ, సుబాహులు అనుచరులతో వచ్చారు.
- రాముడు "శీతేషువు" అన్న అస్త్రాన్ని మారీచుడి పైకి, 'ఆగ్నేయాస్త్రం" తో సుబాహుని పైకి దాడి చేశారు.
- అంతటితో రాక్షస బాధ తొలగి యజ్ఞం నిర్విఘ్నంగా జరిగింది.

**6. అహల్య శాపవిమోచన వృత్తాంతాన్ని వ్రాయండి.**

జ)

- రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట వెళ్ళి యాగ రక్షణ చేశారు.
- ఆ తరువాత మిథిలా నగరానికి పయనమయ్యారు.
- దారిలో పాతదైన అందంగా కనిపిస్తున్న ఒక ఆశ్రమాన్ని రాముడు చూశాడు.
- అక్కడ జనసంచారం లేదని, ఏమిటి చిత్రమని రాముడు అడిగాడు. అది గౌతమముని ఆశ్రమమని చెప్పి విశ్వామిత్రుడు ఇలా అన్నాడు.

- గౌతమ మహర్షి అహల్య అపరాధం చేసిందని ఆమెను బూడిదలో  పడి ఉండమని శపించాడు.
- రాముని రాకతో శాపవిముక్తి కలిగి నిజరూపాన్ని పొందుతావన్నాడు.
- "రామా! గౌతమాశ్రమంలో కాలు మోపి అహల్యకు శాపవిముక్తి కలిగించు." అని విశ్వామిత్రుడు అన్నాడు.
- రాముడి దర్శనంతో అహల్యకు శాపవిముక్తి కలిగింది. అహల్యా గౌతములు రాముణ్ణి గౌరవించారు.

# 2. అయోధ్యా కాండ

## సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. దశరథుడు మంత్రులతో ఆలోచించి శ్రీరాముణ్ణి యువరాజును చేయడానికి నిశ్చయించుకున్నాడు.
2. సభలోని వారంతా శ్రీరామ పట్టాభిషేకాన్నే సమర్థిస్తూ హర్షధ్వానాలు చేశారు.
3. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అలంకరించుకున్న అయోధ్యా నగరాన్ని చూసి మంథర కళ్ళలో నిప్పులు పోసుకున్నది.
4. కైకేయి చాలా ఆనందించి, వార్త చెప్పినందుకు మంథరకు విలువైన బహుమానాన్నందించింది.
5. రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుందని మంథర చెప్పిన చెప్పుడు మాటలను కైకేయి విన్నది.
6. రాముడు 14 సంవత్సరాలు వనవాసానికి పోవాలని, భరతునికి పట్టాభిషేకం జరగాలని కైకేయి దశరథుని కోరింది.
7. కైకేయి తన రెండు వరాలను గురించి రామునితో చెప్పింది.
8. తండ్రి ఆదేశానుసారం రాముడు దండకారణ్యానికి బయలుదేరాడు.
9. శ్రీరాముని మాటలు విన్న దశరథుడు శోకభారంతో స్పృహ కోల్పోయాడు.
10. పుత్ర వ్యామోహంతో కౌసల్య శ్రీరాముని వెంట వనవాసానికి సిద్ధపడింది.
11. సీత కూడా రాముని వెంట వనవాసానికి వెళ్ళడానికే నిశ్చయించుకుంది.
12. కైకేయి స్వయంగా తెచ్చియిచ్చిన నారచీరలను సీతారామలక్ష్మణులు ధరించారు.
13. సుమంత్రుని సారథ్యంలో సీతారామలక్ష్మణులు వనవాసానికి బయలుదేరారు.
14. శ్రీరాముడు వచ్చాడన్న వార్త విని గుహుడు తనవారితో శ్రీరాముని దగ్గరకు బయల్దేరాడు.
15. భరద్వాజ మహర్షి సూచనలననుసరించి యమునానది దాటి చిత్రకూటం చేరుకున్నారు సీతారామలక్ష్మణులు.
16. దశరథుడు సుమంత్రుడి ద్వారా రాముడి విషయాలను తెలుసుకున్నాడు.
17. రాముని ఎడబాటును తట్టుకోలేక దశరథుడు ప్రాణాలను విడిచాడు.
18. గుహుని సహకారంతో భరద్వాజాశ్రమం చేరుకున్నాడు భరతుడు.
19. భరతుడు దుర్బుద్ధితో సైన్యంతో వస్తున్నాడని, మనం ధనుర్బాణాలను సిద్ధం చేసుకుందామని అన్నాడు లక్ష్మణుడు
20. శ్రీరాముడు లక్ష్మణుని ఆలోచనలో పొరపాటు ఉందని చెప్పి భరతుడు అలాంటివాడు కాదని అంటాడు.
21. భరతుని అభ్యర్థన మేరకు శ్రీరాముడు పాదుకలను అనుగ్రహించాడు.
22. పద్నాలుగు సంవత్సరాలు కాగానే రాముని దర్శనం కాకుంటే అగ్ని ప్రవేశం చేస్తానని భరతుడు అంటాడు.
23. శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతంగా అత్రిమహర్షి ఆశ్రమానికి వెళ్ళాడు.
24. మహాపతివ్రత అయిన అనసూయాదేవి సీతకు దివ్యవస్త్రాభరణాలను ఇచ్చింది

# పాత్రస్వభావాలు

1. కైకేయి -

- ఈమె దశరథుని భార్య.   భరతుని తల్లి.
- భరతుని కన్నా రాముని పట్ల అమితమైన వాత్సల్యం కలిగినది.
- మంథర చేసిన దుర్బోధకు లోనైనది.
- సీతారాముల వనవాసానికి కారకురాలైనది.
- తన కుమారనికి మాత్రమే రాజ్యపాలన దక్కాలనుకున్న స్వార్థపరురాలు.
- తాను చేసిన పనికి భరతుని చేత నిందింపబడినది.

2. మంథర -

- ఈమే కైకేయి అరణపు దాసి.
- ఇతరుల సంతోషం చూసి కళ్ళలో నిప్పులు పోసుకునే స్వభావం కలది.
- భరతునికి రాజ్యాధికారం దక్కేటట్లు చూడమని కైకేయి మనస్సును మార్చినది.
- చెప్పుడు మాటలు చెప్పే స్వభావం కలది.
- సీతారాముల వనవాసానికి పరోక్షంగా కారకురాలైనది.

3. గుహుడు -

- గుహుడు గంగానదీ తీరంలో ఉన్న శృంగిబేరపురమునకు రాజు.
- ఇతడు రాముని భక్తుడు.
- రాముడు వనవాసంలో తమ ప్రాంతానికి వచ్చాడని తెలుసుకుని ఆతిథ్యం ఇచ్చినవాడు.
- రాముని ఆదేశం ప్రకారం నావను సిద్ధం చేయించి గంగానదిని దాటించినవాడు.
- అన్నను వెతుకుతూ వచ్చిన భరతునికి రాముని వివరాలు తెలిపినటువంటివాడు.

4. సుమంత్రుడు

- సుమంత్రుడు ధశరథ మహారాజు దగ్గర మంత్రిగా, సారథిగా పనిచేసేవాడు.
- దశరధుడు పుత్రప్రాప్తికోసంచేసే యాగానికి ఋష్యశృంగ మహర్షిని ఆహ్వానిస్తే మేలని సూచించాడు.
- సీతా రామలక్ష్మణులు వనవాసానికి బయలుదేరిన సమయంలో వారిని తన రథములో గుహుని రాజ్యము దగ్గర కు తీసుకెళ్ళి వదిలిపెట్టినాడు.

# సన్నివేశం ద్వారా గ్రహించుట

1. 'శ్రీరాముడు ఇప్పుడే నేను చూస్తుండగానే బయలుదేరాలి' అన్న కైక మాటలను బట్టి నీవేమి గ్రహించావు ?

జ.

- శ్రీరాముని పట్టాభిషేకం కైక దశరధుని ద్వారా ఆపగలిగింది.
- తరువాత వనవాసానికి రాముని వనవాసానికి పంపుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి కైక మంధర మాటలకు పూర్తిగా లోబడి పోయిందని గ్రహించాను.
- కైక మనసు పాషాణంలా మారిపోయిందని గ్రహించాను.
- ఆమె తల్లిలా కాకుండా పూర్తి స్వార్ధపరురాలిగా ప్రవర్తించిందని గ్రహించాను.

2. నీ దర్శనం కాకుంటే అగ్ని ప్రవేశం చేస్తానని భరతుడు రామునితో అనడాన్ని బట్టి ఏమి గ్రహించావు ?

జ. కైకేయి కారణంగా రాముడు వనవాసానికి వెళ్ళవలసి వచ్చింది.

- కైకేయి చేసిన పనిని భరతుడు తప్పు పట్టాడు. సరిచేయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి భరతునికి రామునిపై ఎంతో ప్రేమ ఉన్నదని గ్రహించాను.
- రాజ్యాన్ని స్వీకరించమని భరతుడు అభ్యర్థించాడని గ్రహించాను.
- రాముడు తిరిగి రాకపోతే అగ్ని ప్రవేశం చేస్తాననడానిని బట్టి నిర్ణయం తీసుకుంటే మారని స్వభావం కలవాడని గ్రహించాను.

3. 'మీరు లేకుండా స్వర్గ సుఖాలు లభించినా ఇష్టపడను' అని సీత రామునితో చెప్పినదాన్ని బట్టి నీవేమి గ్రహించావు ?

జ.

- రాముడు వనవాసానికి వెళ్ళే సమయంలో సీత రామునితో పాటు వనవాసానికి వెళ్ళడానికి పట్టుబడుతున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి సీత రాముని వదలి జీవించడానికి ఇష్టపడడంలేదని గ్రహించాను.
- సీత కష్టమైనా వనవాసానికే మొగ్గుచూపిందని గ్రహించాను.
- సీతారాములు ఆదర్శదంపతులని గ్రహించాను.

4. 'అమ్మా ! నువ్వు చెప్పినట్లే చేస్తా' అని కైకేయితో శ్రీరాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి నీవేమి గ్రహించావు?

జ. రాముడు 14 సంవత్సరాలు అరణ్యవాసం చేయాలని కైక దశరథుని వరంకోరుకున్నది.

- రాముడు వెంటనే బయలుదేరాలని కైక కోరిన సందర్భంలోనిది.
- దీనిని బట్టి కైక కీడు చేసినా రాముడు ఆమెను ఎంతగానో గౌరవిస్తున్నాడని గ్రహించాను.
- రాముడు కైకను ద్వేషంచలేదని గ్రహించాను.
- రాముడు ఉత్తమ పురుషుడని గ్రహించాను.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. శ్రీరాముడు వనవాసానికి కారణాలేమిటి?**

జ.

- శ్రీరాముని పట్టాభిషేకం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.
- ఇది చూసి మంథర కళ్ళలో నిప్పులు పోసుకుంది.
- తన చెప్పుడు మాటలతో కైకేయి మనసును మార్చింది.
- కైకేయి దశరథునితో 14 సంవత్సరాలు వనవాసం చేయాలని, భరతునికి పట్టాభిషేకం చేయాలని చెప్పింది.
- కైకేయి మాటలకు దశరథుడు కుప్పకూలిపోయాడు.
- దశరథుడు రాముడిని పిలిపించాడు.
- కైకేయి తాను దశరథుని దగ్గర తీసుకున్న రెండు వరాలను గురిచి రామునికి చెప్పింది.
- రాముడు తండ్రి మాటలను గౌరవించి వనవాసానికి బయలుదేరాడు.
- రామునితో పాటు సీత, లక్ష్మణుడు కూడా వనవాసానికి బయలుదేరారు.

**2. మంథర కైకేయికి చేసిన దుర్బోధను వివరించండి.**

- శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.
- ఇది చూసిన మంథర కళ్ళలో నిప్పులు పోసుకున్నది.
- పరుగు పరుగున కైకేయి దగ్గరకు వెళ్ళి పట్టాభిషేక విషయం చెప్పింది.
- కైకేయి చాలా ఆనందించి వార్త చెప్పినందుకు మంథరకు విలువైన బహుమానాన్నందించింది.
- దుఖించవలసిన సమయంలో ఎందుకు సంతోషిస్తున్నావని కైకేయిని నిలదీసింది.
- నాకు రాముడు, భరతుడు ఇద్దరూ సమానమేనని, రాముడు పట్టాభిషేక్తుడు అవుతున్నాడంటే అంతకన్నా నాకు ఆనందం ఏముంటున్నదని కైకేయి అన్నది.
- కైకేయి మాటలు విని ముక్కున వేలేసుకున్నది మంథర.
- రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది.
- భరతునికి రాజ్యాధికారం దక్కేటట్లు, రాముడు అడవుల పాలయ్యేటట్లు చూడమని దుర్బోధ చేసింది.
- కైకేయి మనసు మారింది.

**3.సీతారామలక్ష్మణులు అయోధ్యను విడిచి చిత్రకూటం చేరిన వృత్తాంతమును రాయండి.**

- తండ్రి మాటను అనుసరించి రాముడు,సీత, లక్ష్మణులు అరణ్యవాసానికి బయలుదేరాడు.
- రథముతో పాటు అయోధ్య నగర ప్రజలు వెళ్ళారు.రథం తమసా నదీ తీరానికి చేరింది.
- ఆ రాత్రి అందరూ అక్కడే విడిది చేసారు.
- ప్రజలు నిద్ర లేచే సమయానికి వాళ్ళని వదిలి సీతారామలక్ష్మణులు అక్కడి నుండి బయలుదేరారు.
- అక్కడి నుండి గంగానది తీరానికి చేరుకుని గుహుని ఆతిథ్యాన్ని ఆరాత్రి స్వీకరించారు.

- గుహుడు సిద్ధం చేసిన నావలో సీతారామలక్ష్మణులు గంగను దాటి వనాలకు బయలుదేరారు.
- సాయంత్రానికి భరద్వాజ ముని ఆశ్రమానికి చేరుకున్నారు.
- మహర్షి సూచనను అనుసరించి సీతారామలక్ష్మణులు యమునా నదిని దాటి చిత్రకూటం చేరుకున్నారు.

**4. భరతుని పాదుకా పట్టాభిషేకం గురించి రాయండి.**

- సీతారామ లక్ష్మణులు వనవాసానికి వెళ్ళిన బాధను తట్టుకోలేక దశరథుడు ప్రాణాలు విడిచాడు.
- తండ్రి మరణం గురించి తెలుసుకున్న భరతుడు అయోధ్యకు వచ్చి తండ్రి అంతిమ క్రియలను నిర్వర్తించాడు.
- శ్రీరామ వనవాస విషయం తెలిసి భరతుడు తల్లిని తప్పు పట్టాడు.
- శ్రీరాముని అయోధ్యకు తీసుకురావడం కోసం భరతుడు బయలుదేరాడు.
- గుహుని సహకారంతో భరతుడు భరద్వాజ ముని ఆశ్రమానికి చేరుకున్నాడు.
- భరతుడు చిత్రకూటం వైపు బయలుదేరాడు.
- చెట్టుఎక్కి చూస్తున్న లక్ష్మణుడు భరతుడు సైన్యంతో రావడాన్ని చూసి భరతునితో యుద్ధం చేయడానికి సిద్ధమవు దామని రామునితో అన్నాడు.
- భరతుడు రాముణ్ణి చూడగానే దు ఖాన్ని ఆపుకోలేక రాముని పాదాలమీద పడ్డాడు.
- తండ్రి మరణ వార్త విని రాముడు విలపించాడు. అయోధ్యకు రమ్మని, రాజువు కమ్మని భరతుడు రాముణ్ణి ప్రార్థి ంచాడు.
- భరతుడు శ్రీరాముడి పాదుకలను గ్రహించి ఈ పాదుకల మీదనే రాజ్యభారాన్ని ఉంచుతానని చెప్పి అయోధ్యకు వెళ్ళాడు.
- వెంటనే రాముని పాదుకలకు భరతుడు పట్టాభిషేకం చేశాడు.

# 3. అరణ్య కాండ

## సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. దండకారణ్యంలోకి ప్రవేశించగానే శ్రీరాముడు అల్లెతాడును ధనుస్సు నుండి వేరుచేశాడు.
2. దండకారణ్యం మధ్యకు చేరుకోగానే విరాధుడు అనే రాక్షసుడు అమాంతంగా సీతారామలక్ష్మణుల పైకి విరుచుకుపడ్డాడు
3. శ్రీరాముని దయవల్ల శాపవిముక్తి కలుగుతుందన్న కుబేరుని మాటలను జ్ఞాపకం చేసుకున్నాడు విరాధుడు.
4. శరభంగ మహర్షి తన తప ఫలాన్నంతా శ్రీరామునికి ధారవోసాడు.
5. శరభంగ మహర్షి సీతారామలక్ష్మణులు చూస్తుండగానే తన దేహాన్ని విడచి అగ్నితేజస్సుతో బ్రహ్మలోకం చేరాడు.
6. సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణ మహర్షి ఆశ్రమం చేరుకోగానే మహర్షి తన తపశ్శక్తినంతా శ్రీరామునకు ధారాదత్తం చేశాడు.
7. అగస్త్యుడు శ్రీరామునకు దివ్యధనుస్సు, అక్షయతూణీరాలు, అమోఘమైన ఖడ్గాన్ని బహూకరించాడు.
8. తన తండ్రికి ఆత్మీయుడైన జటాయువుకు సీతరక్షణ బాధ్యతను అప్పగించాడు శ్రీరాముడు.
9. పంచవటిలో ఒకనాడు శ్రీరాముడు పురాణకథా ప్రసంగంలో ఉండగా శూర్పణఖ అనే రాక్షసి అక్కడికి వచ్చింది.
10. సీత ఉండడం వల్లే తనను నిరాకరిస్తున్నాడని శూర్పణఖ అట్టుడికిపోయింది.

11. శ్రీరాముని ఆజ్ఞ ప్రకారం లక్ష్మణుని కత్తిదెబ్బకు శూర్పణఖ ముక్కు చెవులు తెగిపడ్డాయి.
12. శూర్పణఖ సోదరుడు ఖరదూషణులు పద్నాలుగువేల మంది రాక్షసులతో రాముడిమీదకు దండెత్తారు.
13. సీతను అపహరిస్తే శ్రీరాముడు తట్టుకోలేక తనువు చాలిస్తాడని అకంపనుడు రావణుడికి ఉపాయాన్ని చెప్పాడు.
14. మారీచుడు శ్రీరామునితో శత్రుత్వం తగదని చెప్పినతరువాత రావణుడి ఆవేశం తిరుగుముఖం పట్టింది.
15. శూర్పణఖ మాటల వల్ల రావణుడు తనబలాన్ని, రాముని బలాన్ని పోల్చుకుని చివరకు సీతను అపహరించడానికే నిశ్చయించుకున్నాడు.
16. తాను చెప్పినట్లు చేయకపోతే తన చేతిలో చావు తప్పదని రావణుడు మారీచుడిని హెచ్చరించాడు.
17. రావణుని చేతిలో చావడం కంటే శ్రీరాముని చేతిలో చావడం వలన జన్మ తరిస్తుందని మారీచుడు తేల్చి చెప్పాడు.
18. మారీచుడు బంగారు లేడిలా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.
19. సీత యిష్టాన్ని తోసివేయలేక మాయాలేడిని చంపి అయినా సరే తేవడానికి శ్రీరాముడు సంసిద్ధుడయ్యాడు.
20. మారీచుడు రాముని బాణపు దెబ్బకు అయ్యో రామా, అయ్యో లక్ష్మణా అని అరుస్తూ ప్రాణాలు విడిచాడు.
21. మారీచుని కంఠధ్వనిని రామునిదిగా భావించి సీత ఆందోళన చెందింది.
22. రాముడు ఆపదలో చిక్కుకున్నాడని ఆదుకోవడానికి సీత లక్ష్మణుని వెంటనే వెళ్ళమంది.
23. లక్ష్మణుడు వెళ్ళడాన్ని గమనించిన రావణుడు సన్యాసి వేషంలో సీత సమక్షానికి వచ్చాడు.
24. యతి రూపంలో వచ్చిన రావణుణ్ణి ఆసనం మీద కూర్చుండబెట్టి సముచితంగా సీత అతిథి మర్యాదలు చేసింది .
25. రావణుడు సన్యాసి వేషాన్ని వదిలి పదితలల భయంకరమైన నిజస్వరూపంతో సీత ఎదుట నిలచాడు.
26. అప్పుడప్పుడే నిద్రకుపక్రమిస్తున్న జటాయువుకు సీతాదేవి ఆర్తనాదాలు వినబడ్డాయి.
27. రావణుడు ఖడ్గంతో తనను ఎదిరించిన జటాయువు రెక్కలను, కాళ్ళను నరికివేశాడు.
28. రక్తంతో తడిసి ముద్దయిన జటాయువును చూసి ఆత్మబంధువును పోగొట్టుకున్నట్లు సీత ఆక్రందించింది.
29. ఉత్తరీయపు కొంగులో తన ఆభరణాలను కొన్నింటిని మూటగట్టి సీత వానరుల మధ్య పడేటట్లు వదిలింది.
30. లంకకు చేరి రావణుడి వైభవాన్ని చూసిన సీత తృణప్రాయంగా భావించింది.
31. సీతను అశోకవనంలో ఉంచి చుట్టూ కాపలాగా ఉండి ఎలాగో ఒకలాగా ఒప్పించండని రావణుడు రాక్షస స్త్రీలను ఆజ్ఞాపించాడు.
32. మారీచుణ్ణి వధించిన శ్రీరాముడు లక్ష్మణుణ్ణి చూసి సీతను ఒంటరిగా వదలి ఎందుకు వచ్చావని నిలదీశాడు.
33. అరణ్యంలో సీతను వెతుకుతూ వెళుతున్న రామలక్ష్మణులకు రక్తంతో తడిసిన జటాయువు కనిపించాడు.
34. రావణుడు సీతను అపహరించాడని, ఎదిరించిన తనకీగతి పట్టించాడని జటాయువు శ్రీరామునికి వివరించాడు.

## పాత్ర స్వభావాలు

1. మారీచుడు –

- ఇతను తాటకి అనే రాక్షసుని కుమారుడు.
- విశ్వామిత్రుడు చేస్తున్న యాగాన్ని ధ్వంసం చేయడానికి వచ్చినపుడు రాముని బాణానికి స్పృహ కోల్పోయాడు.
- సీతను అపహరించే విషయంలో రావణునికి ఇది చేయకూడని పని అని చెప్పినవాడు.
- రావణుని చేతిలో చావడం కన్నా రాముని చేతిలో చావడం మేలని అనుకున్నవాడు.
- బంగారు లేడిగా మారి సీతను అపహరించడానికి సహకరించినవాడు.

2. రావణుడు –

- ఇతడు రాక్షసుల నగరమైన లంకకు అధిపతి.

- బ్రహ్మ ఇచ్చిన వరాల వలన ముల్లోకాలను అల్లకల్లోలం చేసినవాడు.
- శూర్పణఖ చెప్పిన మాటలు విని సీతను అపహరించాలనుకున్నవాడు.
- మారీచుని మాటలను పెడచెవిన పెట్టి సీతను అపహరించినవాడు.
- తమ్ముడైన విభీషణుని మాటలను కూడా లెక్కచేయలేదు.
- చివరకు యుద్ధంలో రాముని చేతిలో మరణించినవాడు.

**3. విరాధుడు**

- విరాధుడు దండకారణ్యంలో నివశించే రాక్షసుడు.
- రామలక్ష్మణులు విరాధుని రెండు భుజాలను నరివేస్తారు.
- విరాధుడు ఎంతకూ చావకపోయేసరికి రామలక్ష్మణులు గోతిలో పాతిపెట్టడానికి సంసిద్ధులవుతారు.
- ఆ సమయంలో విరాధుడు తాను గంధర్వుడని, తన పూర్వకథను వివరిస్తాడు.
- దగ్గరలో ఉన్న శరభంగ మహర్షిని దర్శించుకొంటే శుభం జరుగుతుందని చెప్పినవాడు.

**4. శబరి**

- ఈమె ఒక బోయకాంత.
- శబరి పంపానదీ తీరంలో ఆశ్రమాన్ని నిర్మించుకుని కాలాన్ని గడుపుతున్న వృద్ధురాలు.
- సీతారామలక్ష్మణులు శబరి ఆశ్రమానికి వచ్చినపుడు అక్కడ దొరికే పండ్లను వారికి భక్తితో సమర్పించి
- రాముని దర్శనానంతరం అతని అనుమతితో శబరి తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేసిన భక్తురాలు.

**5. జటాయువు**

- జటాయువు పెద్ద గ్రద్ద. ఇతడు సంపాతికి తమ్ముడు.
- సీతాపహరణ సమయంలో జటాయువు రావణుని ఎదిరించాడు.
- రావణుడు తన ఖడ్గంతో జటాయువు రెక్కలను, కాళ్ళను నరికివేశాడు.
- సీతను వెదుకుతున్న రామలక్ష్మణులకు కొనప్రాణంతో ఉన్న జటాయువు రావణుడు సీతను అపహరించిన విషయాన్ని చెప్పి కన్నుమూస్తాడు.
- శ్రీరాముడు జటాయువుకు దహన సంస్కారాలు జరిపించి గోదావరిలో జలతర్పణాలు చేశాడు.

**6 శూర్పణఖ**

- ఈమె ఒక రాక్షసి. రావణాసురుడి చెల్లెలు.
- శ్రీరాముని అందానికి ముగ్ధురాలై తనను చేపట్టమన్నది.
- రాముని ఆజ్ఞ ప్రకారం శూర్పణఖ లక్ష్మణుని చేతిలో విరూపిని అయింది.
- సీతకు నీవే తగిన భర్తవని రావణాసురుని రెచ్చగొట్టి రామరావణ యుద్ధానికి శూర్పణఖ కారణమైనది.

**7 కబంధుడు**

- ఇతడు ఒక భయంకరమైన రాక్షసుడు. కడుపు భాగంలో ముఖం,కన్ను ఉంటుంది.

- తన సమీపంలోకి వచ్చిన రామలక్ష్మణులను కూడా కబంధుడు తన చేతులతో పట్టుకున్నాడు.
- రామలక్ష్మణులు అతడి భుజాలను నరికివేశారు.
- కబంధుడు శాప విమోచనం పొంది , సీతాదేవిని వెతకటంలో సుగ్రీవుని మైత్రి ఉపయోగపడుతుందని, దారిని చూపించాడు.

## సన్నివేశం ద్వారా గ్రహించుట

1. 'శ్రీరాముడు సింహం వంటివాడు ' అని మారీచుడు రావణునితో అనడాన్ని బట్టి మీరేం గ్రహించారు?

జ. సీతను అపహరించాలని రావణుడు నిర్ణయించుకున్నాడు.

- అందుకు మారీచుడి సహాయం కోరి వచ్చాడు.
- అప్పుడు మారీచుడు రామునియొక్క శక్తి సామర్థ్యాలను రావణునికి వివరిస్తున్న సందర్భములోనిది.
- దీనిని బట్టి మారీచుడు రామునియొక్క శక్తిసామర్థ్యాలను తెలుసుకున్నాడని గ్రహించాను.
- మారీచుడు రావణుని హెచ్చరిస్తున్నాడని గ్రహించాను.
- మారీచుడు రాక్షసుడైనా మారిపోయాడని గ్రహించాను.
- మారీచుడు ముందుచూపు కలవాడని గ్రహించాను.

2. సీతకు తగిన భర్తవు నీవేనని శూర్పణఖ రావణునితో అనడాన్ని బట్టి మీరేం గ్రహించారు?

జ. రావణుడు సీతను అపహరించడానికి వెళ్ళగా, మారీచుడు వారించగా వెనక్కు తిరిగి వచ్చాడు.

- కానీ శుర్పణఖ రావణుని సీతను అపహరించమని ప్రోత్సహిస్తున్న సందర్భం లోనిది.
- దీనిని బట్టి శూర్పణఖ దుష్టురాలని గ్రహించాను.
- ఆమె రావణునిలో లేని ఆశలను కలిగించిందని గ్రహించాను.
- రాక్షసుల వినాశనానికి శూర్పణఖ కారకురాలు అయ్యిందని గ్రహించాను.

3. నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముడి చేతిలో చావడం నయం . నా జన్మ తరిస్తుంది – అని మారీచుడు రావణునితో అనడాన్నిబట్టి మీరేమి గ్రహించారు?

జ. సీతను అపహరించాలని రావణుడు నిర్ణయించుకున్నాడు.

- అందుకు మారీచుడి సహాయం కోరి వచ్చాడు.
- అప్పుడు మారీచుడు రామునియొక్క శక్తి సామర్థ్యాలను రావణునికి వివరించినా రావణుడు వినలేదు.
- తనకు సహాయపడకపోతే చంపుతానని రావణుడు చెప్పగా మారీచుడు పలుకుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి మారీచుడు సీతాపహరణానికి సహకరించక తప్పలేదని గ్రహించాను.
- మారీచుడు రాముచేతిలో చావడానికి సిద్ధపడ్డాడని గ్రహించాను.
- మారీచుడు రాముని గొప్పతనాన్ని తెలుసుకున్నాడని గ్రహించాను.

## ప్రశ్నలు - జవాబులు

**1.రావణుడు సీతను అపహరించిన విధానాన్ని వివరించండి.**

జ.శూర్పణఖ చెప్పిన మాటలను విని రావణుడు సీతను అపహరించాలని నిర్ణయించుకున్నాడు.

- మారీచుడు ఎంత చెప్పినా వినకుండా తనకు సహకరించమని రావణుడు బెదిరించాడు.
- మారీచుడు బంగారు లేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.
- ఆ బంగారు జింక తనకు కావాలని సీత రాముడిని కోరింది.
- రాముడు ఆ మాయాలేడిని పట్టుకోవడానికి బాణాన్ని ప్రయోగించాడు.
- మారీచుడు రాముని గొంతుతో పెద్దగా అరుస్తూ నేలకూలిపోయాడు.
- సీత అది విని లక్ష్మణుడిని వెళ్ళమని చెప్పగా అన్నను వెతుకుతూ లక్ష్మణుడు అడవిలోకి వెళ్ళాడు.
- రావణుడు సన్యాసి వేషంలో రాగా సీత అతనికి అన్ని మర్యాదలూ చేసింది.
- రావణుడు నిజస్వరూపంతో సీతను తన రథంలో ఎక్కించుకొని లంకకు తరలిపోయాడు.

**2.రామలక్ష్మణులు సీతను అన్వేషించిన విధానాన్ని వివరించండి.**

జ.రామలక్ష్మణులు సీతను వెదుకుతూ వెళుతున్నపుడు దారిలో జటాయువు కనిపించాడు.

- రావణుడు సీతను అపహరించిన విషయాన్ని జటాయువు రామునికి తెలియజేశాడు.
- కబంధుడు సూచించిన విధంగా రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతానికి చేరుకున్నారు.
- హనుమంతుడి సహకారంతో రామునికి, సుగ్రీవునికి స్నేహం కుదిరింది.
- సుగ్రీవుడి కష్టాన్ని తొలగించడం కోసం రాముడు వాలిని చంపాడు.
- రాముని సూచన ప్రకారం సీతాదేవిని వెతకడానికి సుగ్రీవుడు తన వానరసైన్యాన్ని నాలుగు దిక్కులకు పంపించాడు.
- దక్షిణ దిక్కుగా వెళ్ళిన హనుమంతుడు సముద్రాన్ని లంఘించి లంకానగరానికి చేరుకున్నాడు.
- అక్కడ అశోకవనంలో ఉన్న సీతను చూసి, లంకను దహించి హనుమంతుడు తిరిగి రామలక్ష్మణుల దగ్గరకు చేరుకున్నాడు.

**3.సీతారామలక్ష్మణుల దండకారణ్యవాస వృత్తాంతాన్ని వ్రాయండి. (లేదా)**
**సీతారామ లక్ష్మణులు పంచవటిని చేరుకున్న వృత్తాంతమును వ్రాయండి.**

- సీతారామలక్ష్మణులు చిత్రకూటాన్ని వదిలి దండకారణ్యంలోకి ప్రవేశించారు.
- అరణ్యం మధ్యకు చేరుకోగానే విరాదుడు అనే రాక్షసుడు వారిపైకి విరుచుకుపడ్డాడు.
- రామలక్ష్మణులు పోరాడి గోతిలో పూడ్చిపెట్టారు.
- విరాదుని మాట ప్రకారం శరభంగ మహర్షి ఆశ్రమానికి బయలుదేరారు.
- శరభంగుడుతన తపస్సును రామునికిధారపోసాడు.సుతీక్ష్ణమహర్షి కూడాతన శక్తినంతా రామునికి ధారపోసాడు.
- దండకారణ్యంలో పది సంవత్సరాలు గడిపారు.
- అగస్త్యుడు రామునికి దివ్యధనుస్సును, అక్షయ తూణీరాలను, అమోఘమైన ఖడ్గాన్ని బహూకరించాడు.
- అగస్త్యుడు రాముని పంచవటిలో నివశించమని తెలిపాడు.

- సీతారామలక్ష్మణులు పంచవటిలో పర్ణశాలను నిర్మించుకుని ప్రశాంతంగా జీవిస్తుంటారు.

**4. రామలక్ష్మణులు సీతాదేవిని అన్వేషిస్తూ పంపాసరస్సునకు చేరుకున్న విధమును వర్ణించండి.**

- అరణ్యంలో సీతను వెతుకుతూ వెళుతున్న రామలక్ష్మణులకు రక్తంతో తడిసిన జటాయువు కనిపించాడు.
- సీతను రావణుడు అపహరించాడని వివరించి జటాయువు తనువు చాలిస్తాడు.
- శ్రీరాముడు జటాయువుకు దహన సంస్కారాలు చేశాడు
- రామలక్ష్మణులు దండకారణ్యం నుంచి క్రౌంచారణ్యానికి చేరుకున్నారు.
- అక్కడ కబంధుడు అనే రాక్షసుడు తన రెండు చేతులతో రామలక్ష్మణులను పట్టుకున్నాడు.
- రామలక్ష్మణులు అతడి భుజాలనునరికివేశారు. కబంధుడు తన శాపానికి కారణం చెప్పాడు.
- అతని శరీరాన్నిదహించగా సీతాదేవి దొరికే ఉపాయాన్ని గురించి,సుగ్రీవుడు సహాయంచేస్తాడని చెప్పి కబంధుడు స్వర్గానికి వెళతాడు.
- కబంధుడు సూచించిన మార్గంలో రామలక్ష్మణులు ప్రయాణిస్తూ పంపా సరస్సునకు చేరుకున్నారు.
- అక్కడ ఉన్న శబరి ఆశ్రమానికి వెళ్ళారు. ఋష్యమూక పర్వతానికి ప్రయాణమయ్యారు.

# 4. కిష్కింధ కాండ

సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. ఋష్యమూక పర్వతం నుంచి రామలక్ష్మణులను చూసిన సుగ్రీవుడి గుండెలో రాయిపడ్డట్టయింది.
2. సుగ్రీవుని ఆనతి మీద సన్యాసి వేషంలో హనుమంతుడు రామలక్ష్మణులున్న చోటికి ఒక్క గంతువేశాడు.
3. సుగ్రీవుడు రామలక్ష్మణులతో స్నేహాన్ని కోరుతున్నాడని హనుమంతుడు చాకచక్యంగా మాట్లాడాడు.
4. హనుమంతుని మాట తీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకుంది.
5. హనుమంతుడి అభిప్రాయాలకు సమ్మతి తెలుపుతూ లక్ష్మణుడు తమ వృత్తాంతాన్ని వివరించాడు.
6. హనుమంతుడు రామలక్ష్మణులను భుజాలపై ఎక్కించుకొని ఋష్యమూక పర్వతానికి చేరుకున్నాడు.
7. హనుమంతుని సాయంతో శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.
8. శ్రీరాముడు సుగ్రీవుని భార్యను అపహరించిన వాలిని తప్పక వధిస్తానని మాటఇచ్చాడు.
9. సుగ్రీవుడు గతంలో రాక్షసుడు బలవంతంగా తీసుకుపోతున్న స్త్రీ తమను చూచి ఒక నగల మూట జారవిడిచిందని చెప్పాడు.
10. లక్ష్మణుడు కాలిఅందెలను చూసి అవి తమ వదినగారివేనని గుర్తుపట్టాడు.
11. సుగ్రీవుడు శ్రీరాముని శోకాన్ని పోగొట్టి, సీతాదేవిని తీసుకురావడంలో తగిన ప్రయత్నం చేస్తానన్నాడు.
12. సుగ్రీవుడు వాలితో వైరం వచ్చిన గతకథను శ్రీరాముని చెవిన వేశాడు.
13. ఒకనాటి అర్థరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
14. వాలి ఆవేశంతో సుగ్రీవుడిని బిలం దగ్గరే ఉండమని , మాయావిని చంపి వస్తానని గుహలోకి వెళ్ళాడు.
15. సంవత్సరమైనా అన్న రాకపోయేసరికి వాలి చనిపోయాడని అనుకుని రాక్షసుడు బయటకు రాకుండా సుగ్రీవుడు కొండంత బండతో బిలద్వారాన్ని మూసివేశాడు.
16. కిష్కింధ మంత్రులు బలవంతంగా సుగ్రీవుని రాజుని చేశారు.

17. కొంతకాలానికి వచ్చిన వాలి సుగ్రీవుడిని రాజుని చేయడం చూసి కనులెర్ర జేశాడు.
18. వాలి సుగ్రీవుడిని రాజ్యభ్రష్టుడిని చేయడమే కాకుండా, సుగ్రీవుడి భార్య రుమను అపహరించాడు.
19. సుగ్రీవుడు ప్రాణభయంతో ఋష్యమూక పర్వతాన్ని చేరుకున్నాడు.
20. మతంగముని శాపం కారణంగా వాలి ఋష్యమూక పర్వతం మీద కాలుపెడితే వాలి మరణిస్తాడు.
21. సుగ్రీవుడు భయంకరంగా అరుస్తూ వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
22. వాలి, సుగ్రీవులు ఒకే రకంగా ఉండడంతో శ్రీరాముడు వాలిని స్పష్టంగా గుర్తించలేకపోయాడు.
23. సుగ్రీవుడు వాలి విజృంభణకు తట్టుకోలేక ప్రాణభయంతో ఋష్యమూక పర్వతానికి పరుగులు తీశాడు.
24. సుగ్రీవుణ్ణి గుర్తించడానికి వీలుగా నాగకేసరపులతను మెడలో వేయమని లక్ష్మణుడికి చెప్పాడు శ్రీరాముడు.
25. సుగ్రీవుడు ఆ పూలలతను ధరించి మళ్ళీ వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
26. శ్రీరాముడు విషసర్పంతో సమానమైన బాణాన్ని వాలి మీదకు వదిలాడు.
27. ఉత్తముడైన నీవు ఇలా దొంగదెబ్బ ఎందుకు తీశావని వాలి రాముణ్ణి అడిగాడు.
28. తమ్ముడి భార్యను చెరబట్టడం వంటి అధర్మాలకు ఒడిగట్టినందువల్ల నీకు మరణదండన విధించానన్నాడు శ్రీరాముడు.
29. వాలి భార్య అయిన తారను, కుమారుడైన అంగదుడిని సుగ్రీవునికి అప్పగించి తన ప్రాణాలను వదిలాడు.
30. కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తుల య్యారు.
31. సుగ్రీవుడు వివిధ ప్రాంతాలలో గల వానర వీరులను రావలసిందిగా చెప్పమని హనుమంతుణ్ణి ఆజ్ఞాపించాడు.
32. సీతజాడను తెలుసుకోవడం, రావణుడి నివాసాన్ని పసిగట్టడమే ప్రధానకర్తవ్యమని వానరులతో అన్నాడు శ్రీరాముడు.
33. దక్షిణ దిక్కుకు అంగదుని నాయకత్వంలో హనుమంతుడు, జాంబవంతుడు మొదలైన ప్రముఖులతో కూడిన సేనను సుగ్రీవుడు పంపాడు.
34. సీతాన్వేషణను సఫలం చేయగల సమర్థుడు హనుమంతుడేనని సుగ్రీవుడి నమ్మకం.
35. శ్రీరాముడు తన పేరు చెక్కబడిన ఉంగరాన్ని హనుమంతుడికి ఇచ్చాడు.
36. ఆకలిదప్పులు పట్టి పీడిస్తున్న వానరులు స్వయంప్రభ అనే యోగిని అనుగ్రహంతో ఆకలిదప్పులను తీర్చుకున్నారు.
37. సముద్రపు ఒడ్డుకు చేరుకున్న వానరులు సీత జాడ కనిపెట్టకుండా సుగ్రీవుని చేరరాదన్నారు.
38. సముద్రం మీద వందయోజనాల దూరం ప్రయాణించగలిగినవాడు హనుమంతుడొక్కడేనని నిగ్గుతేల్చాడు జాంబవంతుడు.
39. వానరులు, జాంబవంతుడి ప్రశంసలతో హనుమంతుడు రెట్టించిన ఉత్సాహంతో బలాన్ని పుంజుకున్నాడు.
40. సముద్రాన్ని లంఘించే సమయంలో తన బలాన్ని భూమి భరించలేదని హనుమంతుడు మహేంద్రపర్వత శిఖరాలకు చేరుకున్నాడు.

## పాత్రస్వభావాలు

<u>1. హనుమంతుడు</u> –

- హనుమంతుడు అంజనీ, వాయుదేవుల పుత్రుడు.
- ఇతడు సుగ్రీవుని మంత్రి. రాముని భక్తుడు.
- శాస్త్రాలను, వ్యాకరణాన్ని బాగా చదివినవాడు. విషయాన్ని చెప్పే పద్ధతిలో నేర్పుకలవాడు.
- రామునికి, సుగ్రీవునికి మైత్రి కుదిర్చినవాడు.

- సీతను వెతుకుతూ సముద్రాన్ని దాటి లంకానగరానికి చేరుకుని రావణునికి భయం పుట్టించినవాడు.

2. సుగ్రీవుడు -

- వానరుడైన వాలి సోదరుడు. వాలికి భయపడి ఋష్యమూక పర్వతం మీద నివశిస్తున్నాడు.
- అగ్నిసాక్షిగా రామునితో స్నేహం చేసినవాడు.
- రాముని చేత వాలిని చంపించి కిష్కింధకు రాజైనాడు.
- సీతను వెతకడంలోను, రావణుణ్ణి చంపడంలోను రామునికి అనుక్షణం వెంట ఉండినవాడు.
- మిత్రధర్మాన్ని చక్కగా నిర్వహించినవాడు.

3. వాలి -

- ఇతడు కిష్కింధకు రాజు. సుగ్రీవుని సోదరుడు. మహాబలశాలి.
- తమ్ముడు ద్రోహం చేసాడని భావించి అతడిని రాజ్యం నుండి వెళ్ళగొట్టి, అతని భార్యను చెరబట్టినవాడు.
- శ్రీరాముని చేతిలో మరణించినవాడు.
- చనిపోయే సమయంలో తన తప్పును తెలుసుకున్నవాడు.
- తన భార్య తారను, కుమారుడు అంగదుడిని సుగ్రీవునికి అప్పగించినవాడు.

4. అంగదుడు -

- ఇతను వాలి, తారల కుమారుడు.
- సీతను వెతకడంలో దక్షిణ దిక్కుకు వెళ్ళిన వానర సైన్యానికి నాయకత్వం వహించినవాడు.
- రావణుని దగ్గరకు రాయబారిగా వెళ్ళి, సీతను అప్పగించకపోతే మరణం తప్పదని హెచ్చరించినవాడు.
- రామరావణ యుద్ధంలో రావణుని కుమారుడైన ఇంద్రజిత్తును చంపినవాడు.

## సన్నివేశం ద్వారా గ్రహించుట

1. 'ఉత్తముడని పేరుపొందిన నీవు ఇంత అధర్మంగా ఎందుకు ప్రవర్తించావు ' అన్న వాలి మాటలను బట్టి మీరేం గ్రహించారు?

జ. రాముడు సుగ్రీవునికి రాజ్యాన్ని ఇప్పిస్తానని మాటయిచ్చాడు.

- దాని ప్రకారం వాలిసుగ్రీవుల యుద్ధం చేస్తుండగా రాముడు బాణంతో వాలిని కొట్టాడు.
- అప్పుడు వాలి చనిపోబోతూ రాముని ప్రశ్నించుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి వాలి రాముని తప్పు ఎత్తిచూపినట్లుగా గ్రహించాను.
- వాలి రాముడు ధర్మం తప్పని వాడని తెలుసుకున్నాడని గ్రహించాను.
- రాముడు అన్యాయం చేశాడని వాలి భావించాడని గ్రహించాను.

2.'అన్నా! ఈ కేయూరాలను, కుండలాలను నేను గుర్తుపట్టలేను. కాలి అందెలు మాత్రము వదినగారివే' అన్న లక్ష్మణుడి మాటలను బట్టి మీరేం గ్రహించారు?

జ. సీతాదేవిని వెతుకుతూ రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతానికి చేరుకుంటారు.

- అక్కడి వానరులు రామునికి సీతాదేవి ఆభరణాలను చూపారు.
- అప్పుడు లక్ష్మణుడు రామునితో పలుకుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి లక్ష్మణుడు ప్రతిరోజూ సీతాదేవి పాదాలకు నమస్కరించేవాడని గ్రహించాను.
- లక్ష్మణుడు సీతాదేవిని తల్లిలా భావించాడని గ్రహించాను.

3. శ్రీరాముడు వాలిని చంపిన సన్నివేశము నుండి మీరేం గ్రహించారు?

జ. రాముడు సుగ్రీవునికి రాజ్యాన్ని ఇప్పిస్తానని మాటయిచ్చాడు.

- దాని ప్రకారం వాలిసుగ్రీవుల యుద్ధం చేస్తుండగా రాముడు బాణంతో వాలిని కొట్టాడు.
- వాలి చనిపోబోతూ రాముని తప్పుపట్టాడు.
- దీనిని బట్టి  రాముడు ధర్మబద్ధంగానే వాలిని చంపాడని గ్రహించాను.
- జంతువులను చెట్టు చాటున చేరి చంపటం క్షత్రియ ధర్మమని గ్రహించాను.

**<u>ప్రశ్నలు – జవాబులు</u>**

**1.శ్రీరామ,సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది?**

జ.ఋష్యమూక పర్వతం నుంచి సుగ్రీవుడు రామలక్ష్మణులను చూశాడు.

- వాలి పంపగా వచ్చారేమోనని వారెవరో కనుక్కుని రమ్మని ఆంజనేయుణ్ణి ఆదేశించాడు.
- హనుమంతుడు సన్యాసి రూపంలో ఒక్క గంతు వేసి రామలక్ష్మణులున్న చోటికి వెళ్ళాడు.
- హనుమంతుడు తన గురించీ, సుగ్రీవుని గురించి పరిచయం చేసుకున్నాడు.
- హనుమంతుని మాట తీరు శ్రీరామునికి బాగా నచ్చుతుంది.
- లక్ష్మణుడు తమ వృత్తాంతాన్ని హనుమంతునికి వివరించాడు.
- ఆంజనేయుడు రామలక్ష్మణులను తన భుజాల మీదకు ఎక్కించుకుని ఋష్యమూక పర్వతాన్ని చేరుకున్నాడు.
- శ్రీరామ, సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

**2. వాలి, సుగ్రీవుల మధ్య వైరానికి కారణం ఏమిటి?**

జ.సుగ్రీవుడి అన్న వాలి మహా బలశాలి.

- తండ్రి చనిపోవడంతో పెద్దకుమారుడైన వాలి కిష్కింధకు రాజైనాడు.
- ఒకనాటి అర్ధరాత్రి మాయావి అనే రాక్షసుడు వాలిని యుద్ధానికి రమ్మన్నాడు.
- వాలి, మాయావి ఒక పెద్ద గుహలోకి వెళ్ళి పోరాడుకుంటున్నారు. గుహ బిలం దగ్గర సుగ్రీవుడు ఎదురు చూస్తున్నాడు.
- సంవత్సరం తరువాత గుహ నుండి రక్తం బయటకు రావడంతో అన్న చనిపోయాడనుకుని సుగ్రీవుడు బండతో బిలాన్ని మూసేసి కిష్కింధకు వచ్చాడు.
- వాలి చనిపోయాడనుకున్న మంత్రులందరూ సుగ్రీవుడిని కిష్కింధకు రాజును చేశారు.
- తిరిగి వచ్చిన వాలి సుగ్రీవుడి మీద కోపంతో అతడిని రాజ్యం నుండి వెళ్ళగొట్టి, అతని భార్యను అపహరించాడు
- అప్పటి నుండి వాలి సుగ్రీవుడిని చంపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

**3. శ్రీరాముడు వాలిని చంపిన విధానాన్ని రాయండి?.**

జ.సుగ్రీవుడు చెప్పిన కథను విన్న రాముడు వెంటనే వాలిని చంపడానికి సిద్ధపడ్డాడు.

- రాముడు చెప్పినట్లుగానే సుగ్రీవుడు కిష్కింథకు వెళ్ళి వాలని యుద్ధానికి ఆహ్వానించాడు.
- ఇద్దరి మధ్య యుద్ధం భయంకరంగా జరుగుతున్నది.
- వాలి, సుగ్రీవులు ఒకే పోలికతో ఉండడంతో రాముడు వాలిని చంపలేకపోయాడు.
- సుగ్రీవుడు వాలి దెబ్బలను భరించలేక ఋష్యమూక పర్వతం వైపు పరుగులు తీశాడు.
- రాముడు చెప్పినట్లుగా సుగ్రీవుడు పూలతను మెడలో ధరించి మళ్ళీ వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
- కొంతసేపటికి రాముడు వదలిన బాణం వాలిని తాకింది. వాలి నేలమీదకు కూలిపోయి రక్తపుమడుగులో ఉన్నాడు.
- ఎందుకు చంపావని వాలి అడిగిన ప్రశ్నకు రాముడు ఇతరుల భార్యను అపహరించిన నిన్ను చంపడంలో తప్పులేదని చెప్పాడు.

**4.సీతాదేవిని వెతుకుటకు హనుమంతుడు ఏ విధంగా బయలుదేరాడో వివరించండి?.**

- సుగ్రీవుడు వివిధ ప్రాంతాలలో గల వానరవీరులను రావలసిందిగా చెప్పమని హనుమంతుణ్ణి ఆజ్ఞాపించాడు.
- సుగ్రీవుడు శ్రీరామునితో కలసి వానరవీరులతో సమావేశమయ్యాడు.అన్ని దిక్కులకు సేనలను పంపాడు.
- దక్షిణదిక్కుకు హనుమంతుడు,జాంబవంతుడు మొదలైన ప్రముఖులతో అంగదునినాయకత్వంలోసేననుపంపాడు
- సీతాన్వేషణను సఫలం చేయగల సమర్థుడు హనుమంతుడేనని సుగ్రీవుడి నమ్మకం.
- అందుకే శ్రీరాముడు తన పేరు చెక్కబడిన ఉంగరాన్ని హనుమంతుడికి ఇచ్చాడు.
- అంగదుని నాయకత్వంలో దక్షిణం వైపుకు బయలుదేరినవాళ్ళు అణువణువు గాలిస్తున్నారు.
- సుగ్రీవుడు ఇచ్చిన గడువు పూర్తయింది. చివరకు హనుమదాదులు సముద్రపు ఒడ్డుకు చేరుకున్నారు.
- వందయోజనాల దూరంలో ఉన్న లంకకు చేరేది ఎవరని వానరులు తర్కించుకున్నారు.
- అందరూ కలసి హనుమంతుడొక్కడే ఈ పని చేయగలడని నిర్ణయించారు.
- జాంబవంతుడు, వానరులు కలసి హనుమంతుని దగ్గరకు వెళ్ళి అతని శక్తియుక్తులను ప్రేరేపించారు.
- హనుమంతుడు సముద్రాన్ని లంఘించే సమయంలో భూమి తన బలాన్ని భరించలేదని మహేంద్ర పర్వతానికి చేరుకున్నాడు.
- అక్కడి నుండి హనుమంతుడు వాయువేగంతో లంకకు చేరుకున్నాడు.

# 5. సుందర కాండ

## సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. శ్రీరామ కార్యమునకు వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కలిగించలేదు.
2. సింహిక అనే రాక్షసి హనుమంతుని మింగాలని చూసింది.
3.త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.
4.ఎక్కడా సీత జాడ తెలియకపోయే సరికి సీత మరణించిందేమోనని సందేహించాడు హనుమంతుడు.

5.నిద్రలేచిన రావణుడు అశోకవనం వైపు అడుగులు వేస్తున్నాడు.
6.సీతాదేవికి వినబడేటట్లు రామకథను వర్ణించాడు.
7.హనుమంతుడు తాను శ్రీరామ దూతనని చెప్పుకున్నాడు.
8.ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి హనుమంతుణ్ణి బంధించాడు.
9.లంకను కాల్చాక హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.
10.హనుమంతుడు మహేంద్రగిరి శిఖరం మీద అడుగుపెట్టాడు.
11.సీత యిచ్చిన చూడామణిని శ్రీరామునికి సమర్పించాడు హనుమంతుడు.

## పాత్రస్వభావాలు

18. లంకిణి –

- ఈమె రాక్షసుల నగరమైన లంకానగరానికి అధిదేవత.
- ఈమెను కాదని లంకానగరంలోకి ప్రవేశించడం ఎవరికీ సాధ్యం కాదు.
- హనుమంతుని దెబ్బకు బ్రహ్మ వరాన్ని జ్ఞాపకం చేసుకున్నటువంటిది.
- వానరుడు వచ్చి లంకానగరాన్ని జయిస్తాడని, రాక్షసులకు చావు తప్పదని తెలిసి హనుమంతుడు లంకలోకి ప్రవేశం కల్పించింది.

**25. మైనాకుడు**

- ఇతడు ఒక పర్వతం. మేనకా హిమవంతుల కుమారుడు.
- హనుమంతుడు సముద్రాన్ని దాటునపుడుసముద్రంలో ఉన్న మైనాకుడు బయటకు వచ్చి తన మీద సేద తీరమన్నాడు.
- హనుమంతుడు అందుకు సమయం లేదనిచెప్పి మైనాకుడిని తాకి,ఆయన ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించినట్లుగా తెలిపి ముందుకు సాగినప్పుడు మైనాకుడు ఆశ్చర్యపడతాడు.

**27. త్రిజట** –

- త్రిజట విభీషణుని కూతురు. రాక్షస స్త్రీ అయినా జాలి, దయ కలిగినది.
- తండ్రి లాగానే రావణుడు చేస్తున్న పనులను సమర్థించేది కాదు.
- సీతాదేవిని ఏడిపిస్తున్న రాక్షస స్త్రీలను త్రిజట అదిలించేది.
- అశోక వనంలో సీతాదేవికి  తోడుగా ఉండేది.
- తనకు వచ్చిన కలలో రాముడు వచ్చినట్లు, రావణుడు చనిపోయినట్లు ఉందని సీతాదేవికి చెప్పి ధైర్యంగా ఉండమని ఓదార్చిన దయామూర్తి త్రిజట.

## సన్నివేశం ద్వారా గ్రహించుట

1. లంకా నగరంలో హనుమంతుడు సీతాదేవిని వెదకడాన్నిబట్టి మీరేమి గ్రహించారు?
జ. వానరుల కోరిక మేరకు హనుమంతుడు లంకానగరం లోనికి ప్రవేశించాడు.

- సీత కొరకు లంకలోని రాణివాసాలన్నీ వెదికాడు. చివరకు అశోకవనంలో కనుగొన్నాడు.
- దీనిని బట్టి హనుమంతుడు బలవంతుడు, సాహసవంతుడని గ్రహించాను.

- అశోక వనంలో సీతను గుర్తించడంలో తన తెలివితేటలను చూపాడని గ్రహించాను.
- హనుమంతుడు సమర్థుడు కాబట్టి రాముడు అతనికి తన ఉంగరాన్ని ఇచ్చాడని గ్రహించాను.

**ప్రశ్నలు – జవాబులు**

**1. హనుమంతుని లంకాదహనాన్ని వర్ణించండి?.**

జ.సీతను వెదుకుతూ వెళ్ళిన హనుమంతుడు సముద్రాన్ని దాటి లంకానగరానికి చేరుకున్నాడు.

- లంకిణిని ఎదిరించి హనుమంతుడు లంకానగరంలోనికి ప్రవేశించాడు.
- లంకానగరం మొత్తం గాలించినా హనుమంతునికి సీత జాడ కనిపించలేదు.
- అశోకవనంలో చెట్టుకింది కూర్చొని దు ఖిస్తున్న సీతను హనుమంతుడు చూశాడు.
- హనుమంతుడు తాను శ్రీరామదూతనని చెప్పి పరిచయం చేసుకుని, బాధపడుతున్న సీతను ఓదార్చాడు.
- అశోకవనాన్ని ధ్వంసం చేయడంతో రావణుడు హనుమంతుడిని బంధించాడు.
- హనుమంతుని తోకకు నిప్పును అంటించి లంకానగరమంతా తిప్పమని రావణుడు సైన్యాన్ని ఆదేశించాడు.
- సైన్యం అలాగే చేయడంతో హనుమంతుడు ఆ నిప్పుతో లంకానగరమంతా అంటించి, సముద్రంలో తన తోకను చల్లార్చుకున్నాడు.

# 6. యుద్ధ కాండ

## సంఘటనలను వరుస క్రమంలో రాయండి.

1. హనుమంతుని గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు శ్రీరాముడు.
2. శ్రీరాముడు మనకేం అపకారం చేశాడని విభీషణుడు అన్నాడు.
3. విభీషణుడు రెండు గడియల్లో రామలక్ష్మణులు ఉన్నచోటికి నలుగురు అనుచరులతో చేరాడు.
4. సముద్రాన్ని దాటే ఉపాయమేనిటని సుగ్రీవుణ్ణి ప్రశ్నించాడు శ్రీరాముడు.
5. సేతువు కట్టడం ఐదు రోజుల్లో పూర్తి అయ్యింది.
6. శ్రీరామచంద్రాదులు వానర సైన్యంతో సువేల పర్వతానికి చేరుకున్నారు.
7. రావణుడి దగ్గరకు అంగదుడిని రాయబారిగా పంపాడు శ్రీరాముడు.
8. అంగదుని చేతిలో రావణకుమారుడు ఇంద్రజిత్తు ఓడిపోయాడు.
9. నేలమీద పడిఉన్న రామలక్ష్మణులను సీత చూసింది.
10. రావణుడు ప్రయోగించిన శక్తి అనే ఆయుధం లక్ష్మణుని ఎదలో నాటుకుంది.
11. శ్రీరాముని బాణధాటికి కుంభకర్ణుని తల లంకలో పడిపోయింది.
12. హనుమంతుడు సర్వౌషధి పర్వతాన్ని పెల్లగించి తీసుకు వచ్చాడు.
13. రావణుడు యుద్ధభూమిలో ప్రళయకాల రుద్రునిలా విజృంభించాడు.
14. పడిపోయిన లక్ష్మణుని చూచి విలవిల్లాడి పోయాడు శ్రీరాముడు.
15. శ్రీరాముని బాణాల తాకిడికి రావణుడు తలలు నేలరాలుతున్నాయి.
16. శ్రీరాముడు బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణాసురుణ్ణి అంతమొందించాడు.
17. శ్రీరాముడి ఆదేశం మేరకు లక్ష్మశ్రీస్త్రడు విభీషణుణ్ణి లంకారాజుగా పట్టాభిషక్తుని చేశాడు.

18.సీతను స్వీకరించడానికి రాముడు నిరాకరించాడు.
19.సీత అగ్నిలోకి ప్రవేశించింది.
20.పుష్పకవిమానంలో అయోధ్యకు బయలుదేరాడు రాముడు.
21. పుష్పక విమానంలో నందిగ్రామం చేరుకున్న సీతారామలక్ష్మణులకు భరతుడు ప్రముఖులు స్వాగతం పలికారు.
22. భరతుణ్ణి యువరాజుగా చేశారు.
23. ప్రజానురంజకంగా పరిపాలించాడు శ్రీరాముడు.

## పాత్ర స్వభావాలు

20. విభీషణుడు –

- ఇతను లంకానగరానికి రాజైన రావణుని తమ్ముడు.
- సీతను అపహరించుకురావడం నేరమని అన్నకు మంచిమాటలు చెప్పిన ధర్మమూర్తి.
- అశోకవనంలో రాక్షసుల మధ్య ఉన్న సీతకు తన కుమార్తె అయిన త్రిజటను తోడుగా ఉంచినవాడు.
- అధర్మమార్గాన్ని ఏ మాత్రం సహించలేనివాడు కాబట్టి అన్నను కూడా వదలి రాముని దగ్గరకు చేరినవాడు.
- యుద్ధంలో రామునికి లంకానగర రహస్యాలను చెప్పి సహకరించినవాడు.

21. కుంభకర్ణుడు –

- ఇతను లంకానగరానికి రాజైన రావణుని సోదరుడు.
- ఇతను మహాబలవంతుడు. ఇతనికి ఆరునెలలు ఒక్కరోజుతో సమానం.
- సీతను అపహరించడం తప్పని చెప్పినా, రావణుని తరుపున యుద్ధం చేసినవాడు.
- యుద్ధంలో కుంభకర్ణుడు వానరులను చావుదెబ్బ తీసినవాడు.
- చివరకు రాముడు ప్రయోగించిన ఐంద్రాస్త్రానికి మరణించినవాడు.

22. ఇంద్రజిత్తు –

- ఇతను లంకానగరానికి రాజైన రావణుని కుమారుడు.
- అంగదుని చేతిలో ఓడినపుడు ఇతను కపట యుద్ధానికి దిగినవాడు.
- నాగాస్త్రాన్ని ప్రయోగించి రామలక్ష్మణులను మూర్ఛపోయేట్టు చేసినవాడు.
- శత్రువుల పక్షాన్ని దెబ్బతీయాలని వానరుల ముందు మాయాసీతను సంహరించినవాడు.
- చివరకు యుద్ధంలో లక్ష్మణుడు ప్రయోగించిన ఐంద్రాస్త్రంతో మరణించినవాడు.

## సన్నివేశం ద్వారా గ్రహించుట

1. ‘ లక్ష్మణా ! నీవు మరణించి ఉంటే నా విజయానికి అర్థమేలేదు’ అన్న రాముని మాటలను బట్టి మీరేం గ్రహించారు?

జ. రామరావణ యుద్ధం భీకరంగా జరుగుతున్నది.

- శక్తి అనే ఆయుధం వల్ల లక్ష్మణుడు మూర్ఛపోయాడు.
- హనుమంతుడు ఔషధీ పర్వతం తీసుకురావడంవల్ల హనుమంతుడు లేచి కూర్చున్నాడు.
- రాముడు హనుమంతునితో ఆనందంతో పలికాడు.

- దీనిని బట్టి రామునికి లక్ష్మణుడంటే ప్రాణమని గ్రహించాను.
- రాముడు లక్ష్మణుడు లేకుండా జీవించలేడని గ్రహించాను.
- రామునికి సీత కన్నా విజయంకన్నా లక్ష్మణుని ప్రాణమే ముఖ్యమని గ్రహించాను.

2. 'సీతను రాముడికి అప్పగించడమే అన్ని విధాల మంచిది' – అని హితవు పలికిన విభీషణుని మాటలను బట్టి మీరేం గ్రహించారు?

జ. సీతాపహరణం జరిగిన తరువాత లంకలో రాక్షసులతో యుద్ధ సన్నాహాల గురించి రావణుడు మాట్లాడాడు.

- ఆ సమయంలో విభీషణుడు రావణునికి హితవు చెప్పుచున్న సందర్భంలోనిది.
- దీనిని బట్టి విభీషణుడు రావణుని మేలుకోరే వాడని గ్రహించాను.
- విభీషణుడు లంకానగరం శ్రేయస్సును కోరుకుంటున్నాడని గ్రహించాను.
- విభీషణుడు నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడని గ్రహించాను.

3. 'ఏ దేశంలోనైనా భార్య దొరకవచ్చు. బంధువులు దొరకవచ్చు. కాని లక్ష్మణుడి వంటి తమ్ముడు దొరకడు' అని అన్న శ్రీరాముని మాటలను బట్టి మీరేం గ్రహించారు?

జ. రామరావణ యుద్ధం భీకరంగా జరుగుతున్నది.

- శక్తి అనే ఆయుధం వల్ల లక్ష్మణుడు మూర్ఛపోయాడు.
- హనుమంతుడు ఔషధీ పర్వతం తీసుకురావడంవల్ల హనుమంతుడు లేచి కూర్చున్నాడు.
- రాముడు హనుమంతునితో ఆనందంతో పలికాడు.
- దీనిని బట్టి రామునికి లక్ష్మణుడంటే ప్రాణమని గ్రహించాను.
- రాముడు లక్ష్మణుడు లేకుండా జీవించలేడని గ్రహించాను.
- రామునికి సీత కన్నా విజయంకన్నా లక్ష్మణుని ప్రాణమే ముఖ్యమని గ్రహించాను.

<u>క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.</u>

**1. సముద్రంలో రాముడు నిర్మించిన సేతువు నిర్మాణం గురించి రాయండి.**

జ. హనుమంతుని విజయమే లంకా ప్రయాణానికి తగినదని శ్రీరాముడు సుగ్రీవునితో అన్నాడు.

- రాముడు వానరులందరికీ లంకా నగరానికి ఎలా ప్రయాణించాలో కొన్ని నియమాలను సూచించాడు.
- రామలక్ష్మణులతో పాటు వానరవీరులందరూ ఉత్సాహంతో సముద్ర తీరానికి చేరుకున్నారు.
- రాముడు మూడురాత్రులు సముద్రుణ్ణి ఉపాసించాడు. అయినా సముద్రుడు రాముని ఎదుట నిలవలేదు.
- రాముడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించగా సముద్రుడు సేతువు నిర్మాణానికి సహకరిస్తానన్నాడు.
- విశ్వకర్మ కుమారుడైన నలుడు వంతెనను నిర్మించడానిక యోగ్యుడని సముద్రుడు రామునికి సూచించాడు.
- సేతువు నిర్మాణానికి రాముడు వానరులకు ఆజ్ఞ ఇచ్చాడు.
- పెద్ద పెద్ద చెట్లను, బండరాళ్ళను సముద్రంలో పడేసి నలుని కొలతల ప్రకారం సేతువును ఐదు రోజుల్లో కట్టడం పూర్తిచేశారు.

**2. రామ, రావణుల మధ్య జరిగిన యుద్ధాన్ని వివరించండి.**

జ. రాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని విభజించి, ఎవరి బాధ్యతలను వారికి అప్పగించాడు.

- లంకానగరాన్ని నాలుగు వైపుల నుండీ రాముడు ముట్టడించాడు.

- ఆంజనేయుడి చేతిలో జంబుమాలి మరణించాడు. దీనితో రావణుడు కపటయుద్ధానికి దిగాడు.
- రావణుడు వానర సైన్యం మీద బాణాల వర్షాన్ని కురిపిస్తున్నాడు. ఆ దెబ్బకు సుగ్రీవుడు మూర్ఛపోయాడు.
- రాముడు ఐంద్రాస్త్రంతో కుంభకర్ణుని తలను ఖండించాడు.
- రావణుని కుమారులైన అతికాయుడు, ఇంద్రజిత్తు లక్ష్మణుడి చేతిలో మరణించారు.
- రావణుడు లక్ష్మణుని మీదకు శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించాడు.
- హనుమంతుడు తెచ్చిన ఓషధుల కారణంగా లక్ష్మణుడు లేచి కూర్చున్నాడు.
- మాతలి సూచించడంతో శ్రీరాముడు రావణుని మీదకు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి సంహరించాడు.

**3. శ్రీరాముడు వానర సైన్యంతో లంకానగరాన్ని చేరిన వృత్తాంతమును వివరించండి.**

- సుగ్రీవుడు సముద్రం మీద సేతువును కట్టకుండా లంకను జయించడం దేవతలకు కూడా సాధ్యం కాదని చెప్పి రాముడిని ఓదార్చాడు.
- అందరూ సముద్రతీరాన్ని చేరుకున్నారు. శ్రీరాముడు సముద్రతీరంలో దర్భాసనం మీద కూర్చుని సముద్రుణ్ణి ప్రార్థించాడు.
- సముద్రుడు దారికి వచ్చి లంకకు వెళ్ళడానికి దారినిస్తానన్నాడు.
- విశ్వకర్మ కుమారుడైన నీలుడు సేతువును నిర్మించడానికి యోగ్యుడని సముద్రుడు తెలిపాడు.
- ఆ సేతువును తాను భరిస్తానని మాట ఇచ్చాడు.
- వానరులందరూనీలుడు చెప్పినట్లుగా పెద్ద పెద్ద చెట్లను,బండరాళ్ళను మోసుకు వచ్చి సముద్రంలో పడేస్తున్నారు
- నీలుని కొలతల ప్రకారం వంద యోజనాల పొడవు, పది యోజనాల వెడల్పుగల సేతువును ఐదు రోజుల్లో కట్టడం పూర్తి చేశారు.
- రామలక్ష్మణులు సుగ్రీవునితో కలసి ముందు నడుస్తుండగా వానరులందరూ కోలాహలంగా అవతల ఉన్న లంకా నగరానికి చేరారు.

# ప్రశ్న పత్రం

## అ) ఈ క్రింది వాక్యాలను సంఘటన ఆధారంగా వరుసక్రమంలో వ్రాయండి.

1. అ. చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.
   ఆ. బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు వాల్మీకీ మహర్షి
   ఇ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.
   ఈ. మిథిలానగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర, రామ, లక్ష్మణులు.

**జ. 1.ఆ 2.అ 3.ఈ 4.ఇ**

2. అ. కైకేయి స్వయంగా తెచ్చి ఇచ్చిన నారచీరలను సీతారామలక్ష్మణులు ధరించారు.
   ఆ. శ్రీరాముడు వనవాస విషయంలో తల్లిని తప్పుబట్టాడు భరతుడు.
   ఇ. శ్రీరాముని మాటలు విన్న దశరథుడు శోకభారంతో స్పృహకోల్పోయాడు.
   ఈ. దశరథుడు శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలపడానికి కైకేయి వద్దకు వచ్చాడు.

**జ. 1.ఈ 2.ఇ 3.అ 4.ఆ**

3. అ. కబంధుడు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ పంపాసరస్సున్న ప్రాంతానికి చేరారు శ్రీరామలక్ష్మణులు.
ఆ. వికృతాకారంలో ఉన్న విరాధుడనే రాక్షసుడు అమాంతంగా సీతారామలక్ష్మణులపై విరుచుకుపడ్డాడు.
ఇ. మారీచుడు బంగారులేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.
ఈ. శ్రీరాముడు తాము నివశించడానికి అనువైన ప్రాంతాన్ని సూచించుమని అగస్త్యుణ్ణి అభ్యర్థించారు.

**జ. 1.ఆ 2.ఈ 3.ఇ 4.అ**

4. అ. శ్రీరాముని బలమెలాంటిదో తెలుసుకోవాలనుకున్నాడు సుగ్రీవుడు.
ఆ. అంగదుని నాయకత్వంలో దక్షిణం వైపుకు బయలుదేరాడు హనుమంతుడు.
ఇ. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.
ఈ. కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయ్యారు.

**జ. 1.ఇ 2.అ 3.ఈ 4.ఆ**

5. అ. సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.
ఆ. త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.
ఇ. హనుమంతుడు 'చూశాను సీతమ్మ' ను అని చెప్పాడు.
ఈ. హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలయదిప్పమన్నాడు రావణుడు.

**జ. 1.ఆ 2.అ 3.ఈ 4.ఇ**

6. అ. అంత పురానికి తిరిగివచ్చినా అవమానభారం రావణుణ్ణి ఒక చోట కూర్చోనీయడం లేదు.
ఆ. సముద్రాన్ని దాటే ఉపాయమేమిటని సుగ్రీవుణ్ణి ప్రశ్నించాడు శ్రీరాముడు.
ఇ. విభీషణుడు పల్లకిలో సీతాదేవిని శ్రీరాముడి దగ్గరకు చేర్చాడు.
ఈ. శ్రీరాముడు తన చేతిలో హతుడైనాడని సీతతో రావణుడు పలికాడు.

**జ. 1.ఆ 2.ఈ 3.అ 4.ఇ**

7. అ. లక్ష్మణుడు వెళ్ళడాన్ని గమనించిన రావణుడు సన్యాసి వేషంలో సీత సమక్షానికి వచ్చాడు.
ఆ. మారీచునవి కంఠధ్వనిని రామునిదిగా భావించి సీత ఆందోళన చెందింది.
ఇ. పూలు కోయడానికి వచ్చిన సీతాదేవి జింకను చూసి ఆశ్చర్యపడింది.
ఈ. మృగాన్ని ప్రాణంతో పట్టుకోవాలని శతవిధాల ప్రయత్నించాడు శ్రీరాముడు.

**జ. 1.ఇ 2.ఈ 3.ఆ 4.అ**

8. అ. శ్రీరాముని ఆజ్ఞమేరకు పంచవటిలో పర్ణశాల నిర్మాణం చేశాడు లక్ష్మణుడు.
ఆ. హనుమంతుని మాటతీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకుంది.
ఇ. అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరిగింది.
ఈ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

**జ. 1.ఈ 2.అ 3.ఆ 4.ఇ**

9. అ. సముద్రుడు భయపడి పారిపోతున్నాడు.
ఆ. సముద్రం దాటే ఉపాయమేమిటని సుగ్రీవుణ్ణి ప్రశ్నించాడు శ్రీరాముడు.
ఇ. విశ్వకర్మ కుమారుడైన 'నలుడు' శిల్పకళా నిపుణుడు, సేతువు నిర్మాణానికి యోగ్యుడని సముద్రుడు తెలిపాడు.
ఈ. శ్రీరాముడు సముద్రతీరంలో దర్భాసనం మీద కూర్చొని సముద్రుణ్ణి ఉపాసించాడు.

**జ. 1.ఆ 2.ఈ 3.అ 4.ఇ**

10. అ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సిద్ధమయ్యాడు.

ఆ. పిడుగు పాటులా భయంకరమైన శబ్దాన్ని చేస్తూ శివధనుస్సు విరిగిపోయింది.

ఇ. పరశురాముడు తన దగ్గర ఉన్న విష్ణుధనుస్సును ఎక్కుపెట్టమని సవాల్ విసిరాడు.

ఈ. విశ్వామిత్రుడు, జనకుడు, రామలక్ష్మణులు తప్ప మిగతా అందరూ మూర్ఛ పోయారు.

**జ. 1.ఆ 2.ఈ 3.అ 4.ఇ**

# ఆ) అపరిచిత పద్యము- ప్రశ్నలు

1. పాలమీగడ మించిన పసిడి మనకు
తెలుగుభాషను మించిన తీపి పలుకు
పౌరుషంబున పులిపిల్ల తా నలరు
తెలుగుబిడ్డను గాంచంగ వెలుగు జగము.

ప్రశ్నలు - 1. పసిడి అంటే అర్థమేమి ?

జ. బంగారం

2. పౌరుషం కలిగిన జంతువుగా దేనిని పేర్కొన్నారు ?

జ. పులిని

3. 'భాష' అనుపదానికి వికృతిపదం వ్రాయండి ?

జ.బాస

4. లోకానికి వెలుగునిచ్చేది ఎవరు ?

జ. సూర్యుడు

2. ఇందుగలడందు లేడని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణి వింటే !

ప్రశ్నలు - 1. సర్వోపగతుండు ఎవరు ? ( 2 )

1. బ్రహ్మ 2. విష్ణువు 3. ఈశ్వరుడు 4. ఇంద్రుడు

2. ఈ పద్యం ఎవరిని సంబోధిస్తూ చెప్పబడింది ? ( 3 )

1. ప్రహ్లాదుడు 2. విష్ణువు 3. హిరణ్యకశిపుడు 4. బ్రహ్మ

3. ఈ పద్యం ఏ గ్రంథంలోనిదై ఉంటుంది ? ( 3 )

1. రామాయణం 2. భారతం 3. భాగవతం 4. శివపురాణం

4. 'దానవాగ్రణి' - ఏ సంధికి ఉదాహరణ ? ( 1 )

1. సవర్ణదీర్ఘసంధి 2. గుణసంధి 3. అత్వసంధి 4. ఇత్వసంధి

3. కమలములు నీటబాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
తమతమ నెలవులు దప్పిన
తమ మిత్రులే శత్రులగుట తథ్యము సుమతీ !

**పై పద్యమును చదివి నాలుగు ప్రశ్నలు తయారుచేయండి.**

జ.

1. కమలములు ఎందుకు కమిలిపోతాయి?
2. మిత్రులు శత్రువులగా ఎప్పుడు మారుతారు?

3. కమలములు ఎక్కడ ఉంటాయి?

4. పై పద్యము ఏ శతకములోనిది.

**మరికొన్ని అపరిచిత పద్యాలు –**

1. మొదలు జూచిన గడుగొప్ప పిదప గురుచ
నాదికొంచెము తర్వాత నధికమగుచు
తనరు దినపూర్వ పరభాగ జనితమైన
ఛాయ పోలిక కుజన సజ్జనుల మైత్రి.

2. మఱవవలె కీడు నెన్నడు
మఱవంగరాదు మేలు మర్యాదలతో
దిరుగవలె సర్వజనముల
దరిప్రేమన్ మెలగవలయు దరుణి కుమారా !

3. ద్యుమణి పద్మాకరము వికచముగా జేయు
గుముద హర్షంబుగావించు నమృతసూతి
యర్థితుడు గాక జలమిచ్చు నంబుధరుడు
సజ్జనులు గారె పరహితా చరణమతులు.

4. తల్లిదండ్రులందు దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి ?
పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా !
విశ్వదాభిరామ వినురవేమ !

5. తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తలతోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము కదరా సుమతీ !

6. తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు
తవిలి మృగతృష్ణలో నీరు త్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
జేరీ మూర్ఖుల మనసు రంజింపరాదు.

7. పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా
పుత్రుని కనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ !

8. ఎప్పుడు తప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సప్పంబు పడగ నీడను
కప్ప వసించిన విధంబు గదరా సుమతీ !

9. ఆచార్యున కెదిరింపకు
బ్రోచిన దొర నింద సేయబోకుము కార్యా
లోచనము లొంటి జేయకు

మాచారము విడువ బోకుమయ్య కుమారా !

# అపరిచిత గద్యాలు

**దిగువ పేరా చదివి, ప్రశ్నలకు తగిన జవాబులు వ్రాయండి.**

1. సాహితీ సృజనలో అంతర్జాతీయ కీర్తినందుకొన్న మహాకవి రవీంద్రనాథ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీతజ్ఞుడిగా, చిత్రకారునిగా బహుముఖ ప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేవి 'జనగణమన...' గీతం, గీతాంజలి కావ్యం. 'జనగణమన..' మన జాతీయ గీతంగా పేరొందినది. బంగ్లాదేశ్ జాతీయగీతం కూడా వీరి లేఖిని నుండి వెలువడినదే. ఇలా రెండు దేశాల జాతీయగీతాలనందించిన కవిగా అపూర్వ చరిత్రను సృష్టించారు. శాంతినికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించి గురుదేవుడుగా కీర్తింప బడ్డారు. 1913 లో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

ప్రశ్నలు – 1. రవీంద్రనాథ్ ఠాగూర్ ఏ బహుమతిని అందుకున్నారు ?

 జ. నోబెల్ బహుమతినిఅందుకున్నారు.

2. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలేవి ?

 జ. 'జనగణమన...' గీతం,గీతాంజలి కావ్యం.బంగ్లాదేశ్ జాతీయగీతం

3. ఠాగూర్ స్థాపించిన విద్యాలయమేది ?

 జ.శాంతినికేతన్

4. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?

 జ. రవీంద్రనాథ ఠాగూర్ గారి బిరుదు ఏమిటి?

**2. దిగున పేరాను చదివి నాలుగు ప్రశ్నలు తయారు చేయండి.**

శ్రీ కృష్ణదేవరాయలు 16 వ శతాబ్దం వాడు. సాహిత్యం పై ప్రత్యేక అభిమానం కలవాడు. తన ఆస్థాన సభలో భువనవిజయమనే సభామంటపంలో సాహిత్య గోష్ఠి నిర్వహించేవాడు. ఆస్థానంలో అనేక కవి పండితుల్ని పోషించేవాడు .ఆయన ఆస్థానంలో 8 మంది ప్రసిద్ధ కవులను అష్టదిగ్గజాలు అని పిలిచారు. అందులో అల్లసాని పెద్దన అగ్రగణ్యుడు. తెనాలి రామకృష్ణుడు వికటకవిగా పేరొందినవాడే.రాయలు కవి పోషకుడే కాక స్వయంగా కవి కూడా.' దేశ భాషలందు తెలుగు లెస్స ' అని చాటిన శ్రీకృష్ణదేవరాయల కాలం తెలుగు భాషకు స్వర్ణయుగమై భాసిల్లింది.

జ. 1.శ్రీ కృష్ణదేవరాయలు ఏ శతాబ్దానికి చెందినవారు?

2. శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానసభ పేరేమిటి?

3. అష్టదిగ్గజ కవులు ఎంతమంది?

4. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానం లో ని ఇద్దరు కవుల పేర్లు తెల్పండి?

## కొన్ని అపరిచిత గద్యాలు

1.అంతరించి పోతున్న తెలుగు భాషా సంస్కృతులకు పునరుజ్జీవనం కల్పించుటకై రంగంలోకి దిగిన కందుకూరి పూర్తి సంఘసంస్కరణ దృక్పథంతో పని చేశారు. ఒకే రంగాన్ని ఎంచుకోకుండా సంఘంలో అపసవ్యంగా సాగుతున్న పలు అంశాల వైపు దృష్టిని సారించాడాయన. ప్రధానంగా స్త్రీల అభ్యున్నతిని కాంక్షించిన మహామనీషిగా వాళ్ళ చైతన్యం కోసం అనేక రచనలు చేశారు. చంద్రమతి చరిత్ర, సత్యవతి చరిత్ర వంటివి అందులో కొన్ని. వారి బ్రహ్మ వివాహం నాటకం పెద్దయ్యగారి పెళ్ళి పేరుతో, వ్యవహార ధర్మబోధిని ప్లీడర్ నాటకం పేరుతో ప్రసిద్ధి పొందాయి.

2.విద్యార్థికి క్రమశిక్షణ చాలా అవసరం. ఒక క్రమపద్ధతి ప్రకారం తన పనులన్నీ తానే చేసుకోవాలి. ఇతరులపై ఆధార పడకూడదు. ఎప్పటివని అప్పుడే చేయాలి. ఆత్మనిగ్రహాన్ని అలవరుచుకోవాలి. చీటికి మాటికి కోపం తెచ్చుకోకూడదు. తోటివారిని చూసి ఈర్ష్య పడకూడదు. అసూయ పడకూడదు. చదువులోను, సత్ప్రవర్తనలోనూ తోటివారిని మించాలనే

పట్టుదలతో కృషి చేయాలి. నీ కంటే ముందున్న వారిపట్ల అసూయ కూడదనట్లే, వెనుకబడిన వారి పట్ల చులకన భావం కూడా ఉండకూడదు. వాళ్ళకు తగిన ప్రోత్సాహమివ్వాలి.

3.రామాయణ, భారతాలు భరతజాతి ప్రపంచానికి అందించిన ఇతిహాసాలు. ఇతిహాసం అంటే ఇంతకుముందు జరిగిందని అర్థం. రామాయణం మానవ ఆదర్శ జీవనాన్ని కళ్ళకు కడితే మహాభారతం మానవజీవితంలోని మంచి చెడులను విశ్లేషిస్తుంది. వాల్మీకి, వ్యాసమహర్షులు ప్రపంచానికి అందించిన కానుకలు ఇవి.రెండింటి కథలో, కథనంలో తేడాలున్న ఉపదేశం ఒకటే. ధర్మం జయిస్తుందని తెలపడం. మహాభారతంలోని అంతర్గత గ్రంథం భగవద్గీత. కృష్ణుడు అర్జునునికి దీనిని ఉపదేశించాడు. మానవ జీవిత మూల్యాలను అద్భుతంగా తెలుపుతుంది భగవద్గీత. మధ్యయుగాలలో వెలువడిన మహాగ్రంథం పంచతంత్రం. విష్ణుశర్మ పశుపక్ష్యాదుల పాత్రలతో కథలను చెప్పించి మూర్ఖులైన రాజకుమారులను వివేకవంతులుగా మార్చిన ఇతివృత్తం పంచతంత్రం.

# సృజనాత్మక అంశాలు

## 1. లేఖలు.

1. మీ పాఠశాలలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి మీ స్నేహితునికి లేఖ రాయుము?

పొదలకూరు,
31.08.2018.

ప్రియమైన స్నేహితుడు రాజుకి,

ఇచ్చట నేను క్షేమం. అచ్చట నీవు క్షేమమని తలుస్తున్నాను. నేను సంగ్రహణాత్మక మూల్యాంకనం – 1 పరీక్షలు బాగా రాశాను. ముఖ్యంగా రాయడమేమనగా మా పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చక్కగా జరుపుకున్నాం. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి విచ్చేశారు. మా పాఠశాల ఆవరణ పరిశుభ్రం చేసి, మొక్కలు నాటాము. ఈ ఉద్యమం మనదేశ ప్రధాని నరేంద్రమోదీ గారి స్ఫూర్తితో విజయవంతమైనది. 'పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు ' అంటూ ర్యాలీ చేశాము. మీ పాఠశాలలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గురించి తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
ఎ. మణిరత్నం.

చిరునామా –
ఎ. రాజు,
10 వ తరగతి,
జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,
జలదంకి,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

2. హనుమంతుని శక్తియుక్తులను వర్ణించిన కవిని ప్రశంసిస్తూ అతని రచనలు చదవమని మిత్రునికి లేఖ రాయుము?

జలదంకి,
10-07-2018.

ప్రియమైన మిత్రుడు కుమార్‌కు,

నేను క్షేమము. నీవు కూడా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను. నేను బాగా చదువుతున్నాను. నువ్వు కూడా బాగా చదవాలని ఆశిస్తున్నాను. మాకు 'సముద్రలంఘనం' అనే పాఠం జరిగింది. మా తెలుగు మాష్టారు పాఠాన్ని చాలా చక్కగా చెప్పారు. హనుమంతుని గొప్పతనాన్ని గురించి కవి అయిన అయ్యలరాజు రామభద్రుడు ఎంతో అందంగా కళ్ళకు కట్టినట్లు వర్ణించారు. అయ్యలరాజు రామభద్రుడు గొప్ప కవి. 16 వ శతాబ్దానికి చెందినవారు. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజ కవులలో ఒకడిగా పేరు పొందారు. 'రామాభ్యుదయం' అనే ప్రబంధాన్ని రచించారు. నీవు వీలైతే ఆయన గురించి మరిన్ని విషయాలు తెలుసుకో.

ఇంతే సంగతులు.

ఇట్లు,
నీ ప్రియమైన స్నేహితుడు,
Xxxxxxx,

చిరునామా-
కాసం కుమార్,
కాసం రాజశేఖర్,
అనకాపల్లి గ్రామము, పోస్టు,
మాచవరం మండలం,
గుంటూరు జిల్లా.

3. పల్లెటూరిలోని మనుషుల మధ్య సంబంధాలు అక్కడి ప్రకృతి దృశ్యాలు వర్ణిస్తూ మిత్రుడికి లేఖ రాయుము.

జ.

ఒట్టూరు,
15-07-2018.

ప్రియమైన మిత్రుడు కళ్యాణ్‌కు,

నేను క్షేమము. నీవు కూడా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను. నేను బాగా చదువుతున్నాను. నువ్వు కూడా బాగా చదవాలని ఆశిస్తున్నాను. వచ్చే శెలవులకు నువ్వు తప్పకుండా మా ఊరికి రావాలి. మా పల్లెలు పచ్చదనంతో పక్షుల కిలకిలారావాలతో కళకళలాడుతూ ఉంటాయి. పల్లెలలోని ప్రజలు ఒకరిని ఒకరు ఆత్మీయంగా బంధుత్వాలతో పిలుచుకుంటూ ఉంటారు. స్వచ్ఛమైన గాలి, పచ్చని పంటలు మనసును మరో లోకంలోకి తీసుకువెళతాయి. కాబట్టి నీవు తప్పకుండా మా ఊరికి రావాలి. నీ కోసం ఎదురుచూస్తూ ఉంటాను.

ఇంతే సంగతులు.

ఇట్లు,
నీ ప్రియమైన స్నేహితుడు,
Xxxxxxx,

చిరునామా-
చిరుమామిళ్ళ కళ్యాణ్,
చిరుమామిళ్ళ సుబ్బారావు,
అక్కంపేట గ్రామము, పోష్టు,
మనుబోలు మండలం,

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

4. గ్రామ సమస్యలను పరిష్కరించమని కోరుతూ జిల్లా కలెక్టరు గారికి లేఖ రాయుము.

జ. జలదంకి,
15-07-2018.

గౌరవనీయులైన జిల్లా కలెక్టరు గారికి,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
నెల్లూరు.

ఆర్యా !

నేను జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామానికి చెందినవాడను. మా గ్రామం అనేక సమస్యలకు కేంద్రంగా ఉన్నది. ముఖ్యంగా త్రాగు నీటి సమస్య, దోమలబెడద, డ్రైనేజీ సమస్య, పారిశుద్య సమస్య మా గ్రామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీనిపై స్థానిక నాయకులను, ప్రజాప్రతినిథులను కలిసినా ప్రయోజనం కలగలేదు. కాబట్టి మీరు చొరవ తీసుకొని మా సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నాను.

ధన్యవాదములతో,

ఇట్లు,
తమ విధేయుడు,
Xxxxxxx.

చిరునామా -
గౌరవనీయులైన కలెక్టరు గారు,
జిల్లా కలెక్టరు వారి కార్యాలయం,
నెల్లూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

5. 'కోపం తగ్గించుకోవడం మంచిది' అనే అంశాన్ని తెలుపుతూ మిత్రునికి లేఖ రాయుము.

జ. పొదలకూరు,
10-07-2018.

ప్రియమైన మిత్రుడు మణికి,

నేను క్షేమము. నీవు కూడా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను. నేను బాగా చదువుతున్నాను. నువ్వు కూడా బాగా చదవాలని ఆశిస్తున్నాను. మనిషికి కోపం ఉండడం అత్యంత ప్రమాదకరమైన విషయం. నీవు వీలైనంతగా నీ కోపాన్ని తగ్గించుకో. కోపం వల్ల ఎన్నో అనర్థాలు జరిగాయి. జరుగుతున్నాయి. కోపం వల్ల కలిగే నష్టాలను 'భిక్ష' పాఠంలో కూడా మనం తెలుసుకున్నాము. నీ స్నేహితులకు కూడా కోపాన్ని తగ్గించుకోమని సలహా ఇవ్వు. వీలైనంత వరకు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించు.

ఇంతే సంగతులు.

ఇట్లు,
నీ ప్రియమైన స్నేహితుడు,
Xxxxxxx,

చిరునామా-
వంకా మణి,
వంకా కిరణ్ కుమార్,

ఊటుకూరు గ్రామము, పోస్టు,
విడవలూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

# వ్యాసాలు

**1. పర్యావరణ పరిరక్షణ పై వ్యాసం రాయండి.**

జ. <u>ఉపోద్ఘాతం -</u> పర్యావరణం అనగా మన చుట్టూ ఉన్న భూమి, గాలి, నీరు మొదలైన వాటన్నిటితో కలిసి నిర్మితమానది. ఈ పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని పర్యావరణ పరిరక్షణ అంటారు.

<u>వివరణ -</u> మనం నివసించే ఈ భూమి తల్లితో సమానం. దీనిని మనం నిరంతరం కలుషితం చేస్తున్నాం. అడవులను నిస్సారం చేస్తున్నాం. పరిశ్రమల వ్యర్థాలతో నీటిని కలుషితం చేస్తున్నాం. దీనివల్ల కొత్తరోగాలు వస్తున్నాయి. కర్మాగారాలవల్ల, వాహనాలవల్ల గాలి కాలుష్యమవుతుంది. దీనివల్ల అనేక అనేక అనారోగ్యాలు కలుగుతున్నాయి. కాబట్టి ఈ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే జూన్ 5 వ తేదీన పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటూ మన బాధ్యతను గుర్తుచేసుకుంటున్నాం.

<u>ముగింపు-</u> ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ కనీసం ఒక మొక్కను నాటుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రయత్నం చేయాలి.

చెట్లను పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి.

**2. ఉగ్రవాదం దేశాభివృద్ధికి చేటు అన్న అనే అంశం పై వ్యాసం రాయండి?**

జ. <u>ఉపోద్ఘాతం -</u> ఉగ్రవాదం అనగా హింసామార్గంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి కోరికలు, ఆశయాలు తీర్చుకోవడం. ఇది ఆధునిక కాలంలో వచ్చిన ఒక హింసాపూరిత ఆలోచన.

<u>వివరణ -</u> సమాజంలో అసమానతలు,అశాంతి,పీడనం పెరగడం వల్ల,మతోన్మోదం వృద్ధి చెందడంవల్ల ఈ ఉగ్రవాదం అభివృద్ధి చెందింది. ఇది ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలో వ్యాపించి అశాంతికి కారణం అవుతుంది.అమాయకులు ,ఆవేశపరులైన యువకులు ఈ ఉగ్రవాదంలోకి నెట్టబడి విధ్వంసాలకు కారకులవుతున్నారు.ప్రపంచంలో ఎంతో సంపద దీని నివారణకు ఖర్చు అవుతుంది. దీని వ్యాప్తికి ఎన్నో రాజకీయ, ఆర్ధిక కారణాలు ఉన్నాయి. వీటిని తొలగించి దీనిని ఆపవలసిన బాధ్యత అందరిపై ఉంది.

<u>ముగింపు-</u> ఉగ్రవాదాన్ని సమూలంగా అణచి వేయాలి. యువతను మంచి మార్గంలో నడిపించాలి. శాంతియుత జీవితాన్ని ప్రజలకు అలవాటు చేయాలి.

**3. అవినీతి నిర్మూలనపై వ్యాసం రాయండి?**

జ. <u>ఉపోద్ఘాతం -</u> చట్టబద్దంగా కాకుండా ఇతర పద్దతులలో సంపాదన చేయడాన్ని అవినీతి అంటారు. ఇది అభివృద్ధికి వేరు పురుగు వంటిది.

<u>వివరణ -</u> దేశం అభివృద్ధి చెందాలంటే కష్టించే ప్రజలతోపాటు నీతి వంత మైన పాలన, అధికారులు ఉండాలి. నీతి లేని పాలన వల్ల అస్తవ్యస్తమవుతుంది. సంపద దోపిడీకి గురి అవుతుంది. పనులు సకాలంలో పూర్తికావు. ప్రజలు భాధ్యతాయుతంగా ప్రవర్తించరు.అందువల్ల దేశం అన్ని రకాలుగా వెనుకబడి పోతుంది.అవినీతి వల్ల సామాన్యులకు న్యాయం జరుగదు. కాబట్టి అవినీతి నిర్మూలన అత్యంత ప్రధానమైన అంశము.చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వలననే ఇది సాధ్యమవుతుంది.

<u>ముగింపు-</u> అవినీతి నిర్మూలన జరగాలంటే చట్టాలు చాలా కఠినంగా ఉండాలి. ప్రజలకు బాధ్యతాయుత జీవనం అలవాటు కావాలి. అప్పుడే అవినీతిరహిత సమాజం రూపొందుతుంది.

# కరపత్రాలు

**1. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు వ్యతిరేకంగా కరపత్రాన్ని రూపొందించండి?**

చదువు! చదివించు!

**బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం !**

విద్యతోనే ప్రగతి సాధ్యం. నూరుశాతం పిల్లలు బడిలో చేరి, చదువుకోవాలి. 14 సంవత్సరముల వయసు వరకు ఎలాంటి పని చేయకుండా చూడాలని చట్టం చెబుతుంది. ఇప్పటికీ 30 శాతం మంది పిల్లలు బడి బయటే బాలకార్మికులుగా ఉన్నారు.

చదువుకున్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అందరినీ బడిలో చేర్పించాలి. 'అందరూ చదవాలి – అందరూ ఎదగాలి' అనే నినాదంతో ప్రచారం చేద్దాం. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, సమదుస్తులు ఉచితంగా ఇస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థలేని సమాజాన్ని రూపొందించుకుందాం.

ఇట్లు
నవచైతన్య సేవాసంస్థ,
నెల్లూరు.

**2.స్త్రీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కరపత్రం రూపొందించండి?**

స్త్రీలను గౌరవిద్దాం స్త్రీలను సంరక్షిద్దాం దాడులను నిలువరిద్దాం

<u>స్త్రీలపై దాడులను ఖండిద్దాం</u>

ప్రజలారా..

స్త్రీ సమాజానికి మూలం. ఒక తల్లిగా, చెల్లిగా,భార్యగా స్త్రీ ఈ సమాజానికి ఒక రూపాన్నిస్తుంది. భావి సమాజాన్ని రూపొందిస్తుంది. స్త్రీ లేని సమాజాన్ని మనం ఊహించలేము. అలాంచి స్త్రీలను అపురూపంగా చూసుకోవలసిన బాధ్యత మనపై ఉంది.ఈనాడు స్త్రీలపై అమానుషంగా అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయి. ఇది ఎంతో విచారించవలసిన విషయం.ప్రభుత్వం నిర్భయ లాంటి కఠిన చట్టాలు తెచ్చినా దాడులు ఆగడంలేదు.స్త్రీలపై దాడులను మనం ఖండిద్దాం, దాడుల నివారణకు కృషిచేద్దాం. మన సంస్కృతిని కాపాడుకుందాం.

ఇట్లు
స్త్రీ పరిరక్షణ సేవాసంస్థ,
నెల్లూరు.

**3. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ కరపత్రం రూపొందించండి?**

జ.

కదలండి నిర్మించండి వాడండి

మరుగుదొడ్లు నిర్మించండి- స్వచ్ఛభారత్‌ను సాధించండి

ప్రజలారా.....

బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల చాలా రకాలైన అనర్థాలు జరిగే అవకాశం ఉంది. దీనివల్ల రోగాలకు అవకాశం ఎక్కువ. స్త్రీలకైతే ఈ పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారుతుంది. కొందరు క్రిమికీటకాల కాటుకు గురియై మరణిస్తున్నారు. అందువల్ల మరుగుదొడ్ల వాడకం ఈరోజుల్లో తప్పనిసరిగా మారింది. కాబట్టి అందరూ తప్పని సరిగా మరుగుదొడ్లను నిర్మించుకొని ఉపయోగించుకోవాలి. ప్రభుత్వం కూడా రాయితీలు ప్రకటించి ప్రోత్సహిస్తుంది. అందువల్ల అందరూ మరుగుదొడ్లు నిర్మించుకొని వ్యాధులకు దూరంగా జీవించాలి.

ఇట్లు
నవచైతన్య సేవాసంస్థ,
నెల్లూరు.

# ప్రశ్నావళి

**1. శతక కవిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని రూపొందించండి?**

జ. నమస్కారమండీ.

మా ఇంటర్వ్యూకు ముందుగా మీకు మా హృదయపూర్వక స్వాగతం.

1. మీ విద్యాభ్యాసం ఎలా జరిగింది?
2. మీ కుటుంబం గురించి చెప్పండి?
3. మీరు కవి కావడానికి ప్రేరణ ఏమిటి?
4. మీ కవిత్వంపై ఎవరి ప్రభావం ఉంది?
5. మీరు ఎన్ని శతకాలు రచించారు?
6. మీరు ఏ అవార్డులు పొందారు?
7. మీరు జీవితంలో మరిచిపోలేని సంఘటనను గరించి చెప్పండి?
8. నేటి యువతకు మీరిచ్చే సందేశం?
9. మీ జీవిత లక్ష్యం ఏమిటి?
10. మిమ్మల్ని ప్రోత్సహించింది ఎవరు?

మా ఇంటర్వ్యూకి వచ్చి మా ప్రశ్నలకు సమాధానమిచ్చినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు

నమస్కారం

**2. స్త్రీవాద రచయిత్రిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని రూపొందించండి?**

జ. నమస్కారమండీ.

మా ఇంటర్వ్యూకు ముందుగా మీకు మా హృదయపూర్వక స్వాగతం.

1. మీ తల్లిదండ్రులను గురించి చెప్పండి?
2. మీ విద్యాభ్యాసం ఎలా జరిగింది?
3. మీరు ఏ కవిని ఇష్టపడతారు?
4. తెలుగులో మీకు ఏ కావ్యమంటే ఇష్టం?
5. స్త్రీలపై జరుగుతున్న దాడులపై మీ అభిప్రాయం?
6. మీరు స్త్రీవాద రచయిత్రి ఎలా అయ్యారు?
7. మీకు ఎవరంటే ఇష్టం?
8. మీరు ఎన్ని కావ్యాలు రాశారు?

9. మీరు పొందిన సన్మానాలు తెల్పండి?
10.స్త్రీవాద రచయిత్రిగా మీరు ఎదుర్కొన్న సమస్యలు తెల్పండి?
మా ఇంటర్వ్యూకి వచ్చి మా ప్రశ్నలకు సమాధానమిచ్చినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు
నమస్కారం

**3. మీ పాఠశాలకు విచ్చేసిన మీ ప్రాంత శాసన సభ్యుని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని రూపొందించండి?**
జ. నమస్కారమండీ.
మా ఇంటర్వ్యూకు ముందుగా మీకు మా హృదయపూర్వక స్వాగతం.
1.మీ తల్లిదండ్రులను గురించి చెప్పండి?
2.మీ విద్యాభ్యాసం ఎలా జరిగింది?
3. మీ కుటుంబం గురించి చెప్పండి?
4.మీరు రాజకీయరంగానికి ఎందుకు వచ్చారు?
5.మీరు మొదట పొందిన పదవి ఏది?
6.మీకు ఎవరు ఆదర్శం?
7. మీ జీవిత లక్ష్యం ఏమిటి?
8.మిమ్మల్ని ప్రోత్సహించింది ఎవరు?
9.మీ సంతానం మీ వారసత్వాన్ని తీసుకుంటుందా?
10.ఖాళీ సమయాల్లో మీరేంచేస్తారు?
11.మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలగురించి తెల్పండి?
మా ఇంటర్వ్యూకి వచ్చి మా ప్రశ్నలకు సమాధానమిచ్చినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు
నమస్కారం

# వర్ణన

**1.మీ పాఠశాల వాతావరణాన్ని వర్ణించండి?**

జ.

మా పాఠశాలలోకి అడుగుపెడితే తల్లి ఒడిలో చేరినంత ఆనందంగా ఉంటుంది. మా ఆవరణలోని చెట్లు చల్లని గాలులతో స్వాగతం పలుకుతాయి. పక్షుల కిలకిలా రావాలు వీనుల విందుగా వినిపిస్తాయి. సరస్వతీ దేవి ప్రతిమ చిరునవ్వుతో మమ్మల్ని ఆశీర్వదిస్తుంది. ఉపాధ్యాయుల చిరునవ్వు మాకు నూతన ఉత్సాహాన్ని యిస్తుంది. స్నేహితులతో మాట్లాడుతుంటే, పాఠాలు వింటుంటే సమయం ఎప్పుడు గడిచిపోయిందో మాకే తెలియదు. సాయంత్రం బడిని వదలి వెళ్ళాలంటే దిగులుగా ఉంటుంది. మా పాఠశాల మాకు దేవాలయం, మమతల నిలయం, ఆనందాల కోలాహలం.

**2. సూర్యోదయాన్ని మీ సొంత మాటల్లో వర్ణించండి?**

జ.

తెల్లవారు జామున సముద్రతీరంలో నిలబడి నీలాకాశం వైపు చూస్తుంటే మనసు ఆనందంతో తేలిపోతున్నట్లుగా ఉంటుంది. సముద్రపు సవ్వడి మనసును, అలలు పాదాలను గిలిగింతలు పెడుతుంటాయి. బారులు తీరిన పక్షుల గుంపులు ఆకాశంలో ముగ్గులు వేసినట్లుగా కనిపిస్తాయి. ఉదయిస్తున్న సూర్యుడు ఎంతో అందంగా కనిపిస్తాడు.తెరచాప

పడవలు రంగురంగుల్లో అందంగా కనువిందు చేస్తుంటాయి. లేలేత కిరణాల వెలుగులో లోకమంతా బంగారు రంగులో మెరిసిపోతూ ఉంటుంది. లోకమంతా ఇలానే ఉంటే బాగుంటుందని మనసు కోరుకుంటుంది.

# కవిత

**1. భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష పదాలతో ఒక కవితను రాయండి?**

జ.

ఈ జీవితం తల్లి పెట్టిన భిక్ష
బాల్యంలో తల్లి ఒడి మనకు రక్ష
లోకంలో ప్రతిరోజూ ఒక పరీక్ష
నీ ప్రతి పనికి ఉండాలి నిరంతర సమీక్ష
తల్లిదండ్రులపై చూపవద్దు వివక్ష
వారిని మరిస్తే నీ మనసే విధిస్తుంది శిక్ష

**2.దాదాపు రెండుమూడు..... పరవశంతో పాడుతున్నారు - పాఠ్యాంశం ఆధారంగా కవిత రాయండి?**

జ.

పెద్దదైన రావిమాను
లావుదైన మర్రిమాను
చక్కనైన పూలపాదు
కూరగాయ తోటలెన్నో
చక్కగాను కుదిరెనచట
తెల్లవారి చూడగానె
స్వర్ణమాయె ఆకులన్ని
ఏమిమాయ చేసెనయ్య
సూర్యదేవ నీదుమాయ

3. నీచుట్టూ ఉన్న పరిసరాల్లో మానవజీవితంలో కలిగిన మార్పులపై ఒక కవితను రాయండి?

జ.

ఆకలేసినపుడు అడవులవైపు
దాహంవేసినపుడు ఆకాశంవైపు
చూసిందినేనే - వేచింది నేనే
ఆకలివేసిననాడు పంటనువేసి
దాహంవేసిన నాడు కుంటనులోడీ
నూర్చింది నేనే - కూర్చింది నేనే
ఇటుకలు వరుసగ పేర్చి ఇంటిని కట్టి
మట్టిని మాయగమార్చి కుండగ మార్చి
నేర్చింది నేనే - కృషి చేసింది నేనే
ప్లాస్టిక్కును కనిపెట్టి
పర్యావరణం చెడగొట్టి
జబ్బులు పెంచింది నేనే- పతనం అయ్యింది నేనే

# సంభాషణ

**1. మరుగుదొడ్ల నిర్మాణం గురించి ఇద్దరు మిత్రుల సంభాషణను రాయండి?**

జ.

కవిత – హాయ్ అపర్ణా! చాలా రోజులైంది నిన్ను చూసి, ఏం చేస్తున్నావ్? ఎలా ఉన్నావ్?

అపర్ణ – బాగున్నానే. నేను ముందడుగు అనే స్వచ్ఛంద సంస్థలో పని చేస్తున్నాను. మరి నువ్వు.

కవిత – నేను మా ఊళ్ళోనే కుట్టు శిక్షణా కేంద్రం నిర్వహిస్తున్నాను. ప్రస్తుతం మీ సంస్థ ద్వారా ఏం కార్యక్రమాలు చేస్తున్నారు ?

అపర్ణ – మన జిల్లా కలెక్టరు ముత్యాలరాజుగారు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న 'ఆత్మగౌరవం' కార్యక్రమంలో మరుగుదొడ్ల ఆవశ్యకతను గ్రామాల్లో ప్రచారం చేస్తున్నా.

కవిత – మరుగుదొడ్లు మన మహిళలకు ఎంతో అవసరం కదా! చాలా మంచిపని. మరి మా ఊళ్ళో కొంతమంది పేదలకు మరుగుదొడ్లు లేవు ఎలా?

అపర్ణ – ఆ భయమే అక్కరలేదు. మరుగుదొడ్డి నిర్మించుకునేవారికి ప్రభుత్వమే ఉచితంగా 15,000 రూపాయలు సహాయము చేస్తుంది.

కవిత – చాలా సంతోషం. మనిద్దరం కలిసి మా ఊళ్ళో అందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూద్దాం.

# పార్ట్ – బి 10 మార్కులు

**ఆధునిక వచనంలోకి మార్చుట** ( ప్రశ్న సంఖ్య. 1, 2)

1. మాతృభావన

 1. మాతా ! తప్పు సైరింపుమీ !
 జ. తల్లీ ! తప్పును క్షమించు !
 2. యే హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే.
 జ. ఏ హైందవుడైనా ఈ విధంగా అమర్యాదగీ ప్రవర్తిస్తాడా?
 3. వనితారత్నంబులీ భవ్య హైందవ భూజంగమ పుణ్యదేవతలు.
 జ. స్త్రీ రత్నాలు ఈ గొప్ప హైందవ భూమిపై తిరిగే పుణ్యదేవతలు.
 4. స్త్రీ రత్నములు పూజ్యులేయవమానము ఘటింపరాదు.
 జ. స్త్రీ రత్నాలు పూజ్యులు ఏ అవమానం కలిగించరాదు. (చేయరాదు.)

2. ధన్యుడు

 5. లోభము మోహమును బుట్టించును.
 జ. లోభం మోహాన్ని పుట్టిస్తుంది.
 6. ఇక నాకిక్కడ వసింపదగదు.
 జ. ఇక నాకు ఇక్కడ నివసించడం తగదు.
 7. ధనము పోయిన క్షణమునే లాతివాడగును.
 జ. ధనం పోయిన క్షణమే పరాయివాడౌతాడు.
 8. బుద్ధిమంతుడు సత్వరముగా ధర్మము సమాచరింపవలెను.

జ. బుద్ధిమంతుడు త్వరగా (వెంటనే) ధర్మాన్ని చక్కగా ఆచరంచాలి.

9. ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని.

జ. ఆ సన్యాసి చెప్పగా విని ఎంతో బాధపడ్డాను. (దు ఖించాను.)

10. బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీ పూరములట్లు వినాశము నొందును.

జ. బుద్ధిహీనత వల్ల అన్ని పనులు వేసవికాలపు నదిలో నీళ్ళలా నశిస్తాయి.

11. యౌవనము ఝరీవేగ తుల్యము, జీవనము బుద్బుద ప్రాయము.

జ. యవ్వనం ఝరీవేగ తుల్యం, జీవనం బుద్బుదప్రాయం.

12. జీవనార్థము మిక్కిలి యాయాసం పాటు సయితము వ్యర్థము.

జ. జీవనార్థం మిక్కిలి ఆయాస పడుట సయితం వ్యర్థం.

13. సంసార విషవృక్షమ్మునకు రెండు ఫలములమృత తుల్యము.

జ. సంసార విషవృక్షానికి రెండు ఫలాలు అమృత సమానాలు.

14. అందు( జూడాకర్ణుడను పరివ్రాజకుడు గలడు.

జ. అక్కడ చూడాకర్ణుడనే సన్యాసి ఉన్నాడు.

15. సత్సంగతి కంటె లోకమందు మేలేదియులేదు.

జ. మంచివారి స్నేహం కన్న లోకంలో మేలు ఏదీ లేదు.

5. శతక మధురిమ

16. ఆశ్రితానెన్ని యుగంబులుండగలదో?

జ. ఆ సంపదలు ఎన్ని యుగాలుంటాయో?

17. చిత్తంబు నిలువని శివపూజలవియేల?

జ. చిత్తం నిలుపని శివపూజలు అవి ఎందుకు?

18. గుణమింత కుదురక గుళ్ళు తిరుగుట యేల?

జ. గుణం కొంచెం కూడా కుదురక గుళ్ళు తిరగటం ఎందుకు?

19. విద్యాదానము గూడ నభము దానమునకు సరియే?

జ. విద్యాదానం కూడ అభయ దానానికి సరికాదు.

11.భిక్ష

20. ఇవ్వీటి మీద నాగ్రహము తగునె.

జ. ఈ పట్టణం మీద ఆగ్రహం తగునా?

21. యేనే పాపాత్ముని ముఖంబు నీక్షించితినో?

జ. నేను ఏ పాపాత్ముడి ముఖాన్ని చూశానో?

22. ధనము లేకుండెదరు మూడుతరములందు.

జ. ధనం లేకుండా మూడుతరాల వరకు ఉంటారు.

**కర్తరీ , కర్మణీ వాక్యాలు.** **( ప్రశ్న సంఖ్య. 3, 4)**

1. వాల్మీకీ రామాయణాన్ని రచించెను. (కర్తరీ)

జ. రామాయణం వాల్మీకీ చేత రచించబడెను. (కర్మణీ)

2. రామకృష్ణారావు ఆమోదముద్ర వేశారు. (కర్తరీ)

జ. రామకృష్ణారావుచే ఆమోదముద్ర వేయబడింది. (కర్మణీ)

3. దున్నేవానికి భూమినిచ్చే హక్కు తయారయింది. (కర్తరీ)

జ. దున్నేవానికి భూమినిచ్చే హక్కు తయారుకాబడింది. (కర్మణీ)

4. బూర్గుల వారు మంచి నిర్ణయాలు తీసుకున్నారు. (కర్తరీ)

జ. బూర్గుల వారిచే మంచి నిర్ణయాలు తీసుకోబడ్డాయి. (కర్మణీ)

5. సుగ్రీవుడు వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు. (కర్తరీ)

జ. సుగ్రీవునిచే వాలి యుద్ధానికి ఆహ్వానించబడ్డాడు. (కర్మణీ)

6. స్త్రీల సమూహం మాకు గొప్ప ప్రేరణ ఇచ్చింది. (కర్తరీ)

జ. స్త్రీల సమూహంచే మాకు గొప్ప ప్రేరణ ఇవ్వబడింది. (కర్మణీ)

7. వరిచేలో కుప్పలు వేశారు. (కర్తరీ)

జ. వరిచేలో కుప్పలు వేయబడ్డాయి. (కర్మణీ)

8. యాచక వృత్తిచే సమస్త గౌరవం హరించబడును. (కర్మణీ)

జ. యాచక వృత్తి సమస్త గౌరవాన్ని హరిస్తుంది. (కర్తరీ)

9. చంద్రుడిలోని మచ్చ విష్ణువులాగా కనిపిస్తూ అలరించబడుతోంది. (కర్మణీ)

జ. చంద్రుడిలోని మచ్చ విష్ణువు లాగా కనిపిస్తూ అలరిస్తున్నది. (కర్తరీ)

10. రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ వివరించబడ్డాయి. (కర్మణీ)

జ. రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ వివరించారు. (కర్తరీ)

11. తిరువాన్కూరులో ఒక స్త్రీ మంత్రిణిగా నియమించబడింది. (కర్మణీ)

జ. తిరువాన్కూరులో ఒక స్త్రీని మంత్రిణిగా నియమించారు. (కర్తరీ)

12. వ్యాసునిచే భిక్షా పాత్ర పగులగొట్టబడింది. (కర్మణీ)

జ. వ్యాసుడు భిక్షా పాత్రను పగులగొట్టెను. (కర్తరీ)

**ప్రత్యక్ష – పరోక్ష కథనాలు** **( ప్రశ్న సంఖ్య. 5,6)**

1. వఅద్రైన చేను దున్నవద్దని కవి అన్నాడు. (పరోక్ష)

జ. " వఅద్రైన చేను దున్నవద్దు. " అని కవి అన్నాడు. (ప్రత్యక్ష)

2. " ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది. " అని అందరూ అన్నారు. (ప్రత్యక్ష)

జ. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అన్నారు. (పరోక్ష)

3. " నేను, నా పేరు, మావూరు అంతా ఒక్కటే. " అని రామగిరి కేశవదాసుతో అన్నారు. (ప్రత్యక్ష)

జ. తాను, తనపేరు, తమవూరు అంతా ఒక్కటేనని రామగిరి కేశవదాసుతో అన్నారు. (పరోక్ష)

4. తన రచనలో తన జీవితముందని రచయిత అన్నాడు. (పరోక్ష)

జ. " నా రచనలో నా జీవితముంది." అని రచయిత అన్నాడు. (ప్రత్యక్ష)

5. " అందరు విద్యనేర్వండి." అని ప్రభుత్వం అంటున్నది. (ప్రత్యక్ష)

జ. అందరూ విద్యనేర్వండని ప్రభుత్వం అంటున్నది. (పరోక్ష)

6. వాళ్ళమ్మ చెప్పింది భాను ప్రకాశ్ ఊరికి వెళ్ళాడని. (పరోక్ష)

జ. " భానుప్రకాశ్ ఊరికి వెళ్ళాడు. " అని వాళ్ళమ్మ చెప్పింది. (ప్రత్యక్ష)

7. " నేనెప్పుడు పుట్టానో, నాకు తెలియదు. " అని వాళ్ళమ్మ చెప్పింది. (ప్రత్యక్ష)

జ. తానెపుడు పుట్టానో, తనకు తెలియదని కుర్రవాడు అన్నాడు. (పరోక్ష)

8. " నేను రాను " అని నరేష్ రఘుతో అన్నాడు. (ప్రత్యక్ష)

జ. తాను రానని నరేష్ రఘుతో అన్నాడు. (పరోక్ష)

9. " నన్ను మీరు క్షమింపవలయును." అని జంఘాలశాస్త్రి అన్నాడు. (ప్రత్యక్ష)

జ. తనను వాళ్ళు క్షమింపవలయునని జంఘాలశాస్త్రి అన్నాడు. (పరోక్ష)

10. " మాకు ఎందరో సహకరించారు. " అని రచయితలు అన్నారు. (ప్రత్యక్ష)

జ. తమకు ఎందరో సహకరించారని రచయితలు అన్నారు. (పరోక్ష)

11. "నన్ను కనని తల్లివినీవు. నిన్ను నా తల్లిగానే గౌరవిస్తాను. " అని శివాజీ ఆమెతో అన్నాడు. (ప్రత్యక్ష)

జ. తనను కనని తల్లి ఆమెయని, ఆమెను తన తల్లిగానే గౌరవిస్తానని శివాజీ ఆమెతో అన్నాడు. (పరోక్ష)

**వ్యతిరేకార్థక వాక్యాలు** **(ప్రశ్న సంఖ్య - 7)**

1. స్త్రీలు చరిత్ర నిర్మాతలుగా నిలిచారు.
జ. స్త్రీలు చరిత్ర నిర్మాతలుగా నిల్వలేదు.
2. అమ్మ తమ్ముని పక్షం వహించింది.
జ. అమ్మ తమ్ముని పక్షం వహించలేదు.
3. వెన్నెల రాత్రిని పగలుగా మారుస్తున్నది.
జ. వెన్నెల రాత్రిని పగలుగా మార్చడంలేదు.
4. అందరూ మహిళలను గౌరవించాలి.
జ. అందరూ మహిళలను గౌరవించకూడదు.
5. వాడు రేపు రావచ్చు.
జ. వాడు రేపు రాకపోవచ్చు.
6. కష్టపడి మార్కులు పొందాలి.
జ. కష్టపడి మార్కులు పొందకూడదు.
7. రాత్రి అంతా పొలాల్లో జాగారం చేశాం.
జ. రాత్రి అంతా పొలాల్లో జాగారం చేయలేదు.
8. లేఖ రాయడం ఆలస్యం అయింది.
జ. లేఖ రాయడం ఆలస్యం కాలేదు.
9. నిన్ను మా ఊరు తీసుకురావాలనుకున్నాను.
జ. నిన్ను మా ఊరు తీసుకురావాలనుకోలేదు.
10. వరికుప్ప చేలో నీరుపడ్డది.
జ. వరికుప్ప చేలో నీరు పడలేదు.

**సంశ్లిష్ట వాక్యాలు** **( ప్రశ్న సంఖ్య. 8, 9)**

ఒకటి గాని అంత కంటే ఎక్కువ ఉపవాక్యాలు, ఒక ప్రధాన వాక్యం కలసి సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది. ఇలా సంశ్లిష్ట వాక్యంగా ఏర్పడునప్పుడు ఉపవాక్యాల క్రియలు అసమాపక క్రియలుగా మారుతాయి. ప్రధాన వాక్య క్రియకు ఎలాంటి మార్పు ఉండదు.

ఒకే నామవాచకం గానీ, ఒకే సర్వనామంగానీ పునరుక్తం కాకూడదు. ఉపవాక్యాలలో నామవాచకం గానీ, సర్వనామం గానీ పునరుక్తమైతే మొదటి వాటిని ఉంచి, తరువాత వాటిని తీసివేయాలి. వాక్యసంబంధాలను బట్టి ఉపవాక్య అసమాపక క్రియలకు వివిధ ప్రత్యయాలు చేరుతాయి.

1. క్త్వార్థక వాక్యం - ఇ
2. శత్రర్థక వాక్యం - తూ, టూ (ఊ)
3. ఛేదర్థకం - తే, ఇతే
4. అప్యర్థక వాక్యం - ఇనా

**1. క్త్వార్థక వాక్యాలు - భూతకాల అసమాపక క్రియలు.**

ఒక క్రియ జరిగిన తరువాత మరో క్రియ జరుగుతుంది. క్రియకు 'ఇ' అనే ప్రత్యయం చేరుతుంది.

1. అజయ్ అన్నం తిన్నాడు. బడికి వెళ్ళాడు.
జ. అజయ్ అన్నం తిని, బడికి వెళ్ళాడు.
2. అపర్ణ జడ వేసుకున్నది. అపర్ణ పూలు పెట్టుకున్నది.
జ. అపర్ణ జడ వేసుకుని, పూలు పెట్టుకున్నది.
3. గౌతమి సంగీతం నేర్చుకుంది. గౌతమి బాగా పాడింది.
జ. గౌతమి సంగీతం నేర్చుకుని, బాగా పాడింది.

4. రైతులు పంటలు కైలు చేశారు. ధాన్యం పండించారు.
జ. రైతులు పండలు కైలు చేసి, ధాన్యం పండించారు.
5. సోన్‌దేవుడు రాణి వాసపుస్త్రీలను బందీలుగా తెచ్చారు. శివాజీ ముందు ఉంచారు.
జ. సోన్‌దేవుడు రాణివాసపు స్త్రీలను బందిలుగు తెచ్చి, శివాజీ ముందు ఉంచారు.

**2. శత్రర్థక వాక్యాలు –** రెండు క్రియలు ఒకేసారి జరుగుతాయి. ఈ వాక్యంలోని అసమాపక క్రియకు 'తూ,టూ (ఉ) అనే ప్రత్యయాలు చేరతాయి. ఇది వర్తమాన కాల అసమాపక క్రియ.

1. రజియా పాట పాడుతున్నది. రజియా ఆడుకుంటున్నది.
జ. రజియా పాట పాడుతూ, ఆడుకుంటున్నది.
2. కమల అన్నం తింటున్నది. కమల టి.వి. చూస్తున్నది.
జ. కమల అన్నం తింటూ, టి.వి. చూస్తున్నది.
3. రాత్రంతా చుక్కలు చూస్తున్నాను. రాత్రంతా నిద్రపోయాను.
జ. రాత్రంతా చుక్కలు చూస్తూ, నిద్రపోయాను.
4. ఆ పెద్దమనిషి గోరంతదీపాలను వెలిగిస్తున్నాడు. తృప్తిని పొందుతున్నాడు.
జ. ఆ పెద్దమనిషి గోరంతదీపాలను వెలిగిస్తూ, తృప్తిని పొందుతున్నాడు.

**3. ఛేదర్థక వాక్యాలు –** మొదటి క్రియ జరిగితేనే తరువాత క్రియ జరుగుతుంది. అనే షరతు ఉంటుంది. ఈ వాక్యం లోని అసమాపక క్రియకు 'తే' – 'ఇతే' అనే ప్రత్యయాలు చేరతాయి.

1. సరిగ్గా మందులు వాడు. జబ్బు తగ్గుతుంది.
జ. సరిగ్గా మాందులు వాడితే, జబ్బు తగ్గుతుంది.
2. కష్టపడు. ఫలితం ఉంటుంది.
జ. కష్టపడితే, ఫలితం ఉంటుంది.
3. వేమన పద్యం ఒకసారి చదువు. పద్యం అర్థమవుతుంది.
జ. వేమన పద్యం ఒకసారి చదివితే, అర్థమవుతుంది.
4. వానలు కురవాలి. పంటలు పండాలి.
జ. వానలు కురిస్తే, పంటలు పండాలి.
5. పిల్లలు బడికి వస్తారు. పిల్లలు బాగా చదువుతారు.
జ. పిల్లలు బడికి వస్తే, బాగా చదువుతారు.

**4. అప్యర్థక వాక్యాలు –** మొదటి క్రియకు తరువాత క్రియ వ్యతిరేకంగా జరుగుతుంది. ఈ వాక్యం లోని అసమాపక క్రియకు 'ఇనా' అనే ప్రత్యయం చేరుతుంది.

1. శ్రీనివాస్ బాగా చదివారు. శ్రీనివాస్‌కి మార్కులు రాలేదు.
జ. శ్రీనివాస్ బాగా చదివినా మార్కులు రాలేదు.
2. వరదలు వచ్చాయి. పంటలు నాశనం కాలేదు.
జ. వరదలు వచ్చినా పంటలు నాశనం కాలేదు.
3. చుట్టాలు వచ్చారు. రైలు రాలేదు.
జ. చుట్టాలు వచ్చినా రైలు రాలేదు.
4. ఉత్పత్తులు బాగా పెరిగాయి. ధరలు తగ్గలేదు.
జ. ఉత్పత్తులు బాగా పెరిగినా ధరలు తగ్గలేదు.
5. తొలకరి వచ్చింది. వర్షాలు పడలేదు.
జ. తొలకరి వచ్చినా వర్షాలు పడలేదు.
6. అతడు పోటీకి వెళ్ళాడు. బహుమతి రాలేదు.

జ. అతడు పోటీకి వెళ్ళినా బహుమతి రాలేదు.

**సంయుక్త వాక్యాలు -** **(ప్రశ్న సంఖ్య - 10)**

సమప్రతిపత్తి గల రెండుగాని అంతకంటే ఎక్కువ వాక్యాలు కలసి సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. ఇందులో అన్నీ ప్రధాన వాక్యాలే కనుక క్రియలో ఎలాంటి మార్పు ఉండదు.

1. అనుకూల సంబంధం - కాబట్టి
2. ప్రతికూల సంబంధం - కాని
3. సంకలన సంబంధం - మరియు, కామా ( , )

**1. సంకలన వాక్యాలు -** సమనామ సంబంధం కాని, సమక్రియా సంబంధం కాని ఉన్న సామాన్య వాక్యాలను కలిపితే వాటిని సంకలన సంబంధం ఉన్న సంయుక్త వాక్యాలని అందురు. ఈ వాక్యాలను 'మరియు' అనే పదంతో అనుసంధానం చేయవచ్చు.

1. సుజాత తెలివైనది. సుజాత అందమైనది.
జ. సుజాత తెలివైనది మరియు అందమైనది.
2. గీత సంగీతం నేర్చుకుంటుంది. గీత నాట్యం నేర్చుకుంటుంది.
జ. గీత సంగీతం , నాట్యం నేర్చుకుంటుంది.
3. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.
4. శ్రీను బడికి వెళ్ళాడు. జాన్‌రెడ్డి బడికి వెళ్ళాడు. హస్మత్ బడికి వెళ్ళాడు.
జ. శ్రీను , జాన్‌రెడ్డి, హస్మత్ బడికి వెళ్ళారు.
5. రామకృష్ణుడు గురువు. వివేకానందుడు శిష్యుడు.
జ. రామకృష్ణుడు, వివేకానందుడు గురుశిష్యులు.
6. అజిత అక్క. శైలజ చెల్లెలు.
జ. అజిత, శైలజ అక్కాచెల్లెళ్ళు.

**2. వైరుధ్య వాక్యాలు -** మొదటి వాక్యంలో జరిగిన క్రియకు రెండవ వాక్యంలో జరిగిన క్రియ విరుద్ధంగా ఉండే దానిని వైరుధ్య సంబంధం ఉన్న సంయుక్త వాక్యం అంటారు. ఈ వాక్యాలను 'కాని' అనే పదంతో అనుసంధానం చేయవచ్చు.

1. అతడు లక్షలు సంపాదించాడు. అతడు ఖర్చు పెట్టడు.
జ. అతడు లక్షలు సంపాదించాడు కాని ఖర్చు పెట్టడు.
2. అతడు డాక్టరు. రోగులను చూడడు.
జ. అతడు డాక్టరు కానీ రోగులను చూడడు.
3. రైలు వచ్చింది. చుట్టాలు రాలేదు.
జ. రైలు వచ్చింది కానీ చుట్టాలు రాలేదు.
4. వర్షాలు వచ్చాయి. చెరువులు నిండలేదు.
జ. వర్షాలు వచ్చాయి కానీ చెరువులు నిండలేదు.

**3. అనుకూల వాక్యాలు -** మొదటి వాక్యంలో జరిగిన క్రియకు రెండవ వాక్యంలో జరిగిన క్రియ అనుకూలంగా ఉండే దానిని అనుకూల సంబంధం ఉన్న 'సంయుక్త వాక్యం' అందురు. ఈ వాక్యాలను 'కాబట్టి' అను పదంతో అనుసంధానం చేయవచ్చు.

1. జానపదునికి తీరికలేదు. ఉత్తరం రాయలేక పోయాడు.
జ. జానపదునికి తీరికలేదు కాబట్టి ఉత్తరం రాయలేకపోయాడు.
2. మబ్బులు పట్టాయి. వర్షం కురిసింది.
జ. మబ్బులు పట్టాయి కాబట్టి వర్షం కురిసింది.
3. వ్యాసునికి భిక్ష దొరకలేదు. కాశీని శపించబోయాడు.
జ. వ్యాసునికి భిక్ష దొరకలేదు కాబట్టి కాశీని శపించబోయాడు.
4. నీటి బోదెకు కన్నం పడింది. కుప్ప చేలో నీరు పడింది.
జ. నీటి బోదెకు కన్నం పడింది కాబట్టి కుప్ప చేలో నీరు పడింది.

**వివిధ రకాల సామాన్య వాక్యాలు** **(ప్రశ్న సంఖ్య - 11,12,13,14)**

**1. ప్రశ్నార్థక వాక్యాలు -** వాక్యాంతరంలో 'ఆ' అనే ప్రత్యయం చేరడం వలన ఏర్పడుతాయి. మరో రకం ఎందుకు?, ఎప్పుడు?, ఎట్లా? , ఎవరు? , ఏమిటి? మొదలైన రూపాలు చేర్చడం వల్ల కూడా ఏర్పడుతాయి.

1. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా?
2. ఇవ్విటి మీద నాగ్రహము తగునె?
3. 'ఉన్న ఊరు కన్న తల్లితో సమానం' అనే నీతి నీకు తెలియదా?
4. ఎవ్వరా పైడి బొమ్మా?
5. నిజంగా నీవు శాంత స్వభావుడవా?
6. భారత భూమిపై ఇటువంటి దుశ్చర్యలు సాగుతాయా?
7. నా ఆజ్ఞను నీవు గమనించలేదా?
8. అమరావతి శిల్పాలు అద్భుతమైనవి. ఎందుకు?
9. మన రాజధాని నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది?
10. ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణుడు కావడం ఎలా?

**2. సందేహార్థక వాక్యాలు -** ఈ వాక్యంలో క్రియలు సందేహార్థంలో ఉంటాయి. ఈ వాక్యాలలో ధాతువునకు చివర 'ఓ - ఏమో' అనే ప్రత్యయాలు చేరుతాయి.

1. అజయ్‌కి మంచి ర్యాంకు వస్తుందో? రాదో?
2. సమావేశం రేపు జరుగుతుందేమో?
3. మాధవి టీచరో? డాక్టరో?

**3. నిషేదార్థక వాక్యాలు -** ఈ వాక్యాల క్రియ నిషేదార్థక రూపంలో ఉంటుంది. నిషేదార్థక వాక్యాలలో కర్త మధ్యమ పురుషలో ఉంటుంది. ఈ వాక్యాలలో అకారాంతమైన ధాతువునకు చివర 'వద్దు- కూడదు - రాదు' అనే ప్రత్యయం చేరుతుంది.

1. మీరు రావద్దు.
2. రోడ్డు మీద నడిచేటప్పుడు దిక్కులు చూడవద్దు.
3. మద్యపానం సేవించరాదు.
4. చెప్పుడు మాటలు వినకూడదు.
5. తరగతిలో మాట్లాడరాదు.
6. బస్సులో పొగత్రాగరాదు.
7. పర్యావరణాన్ని నాశనం చేయవద్దు.

**4. సామర్థ్యార్థక వాక్యాలు –** సామర్థ్యములను తెలియజేయు వాక్యాలను సామర్థ్యార్థక వాక్యాలని అంటారు. సామర్థ్యార్థక వాక్యాలలో ధాతువునకు చివర 'కల - కలుగు' అనే ప్రత్యయాలు చేరుతాయి.

1. గరికపాటి నరసింహారావు ఉపన్యాసం బాగా చేయగలడు.

2. రమేష్ అన్ని పద్యాలను కంఠస్తం చేయగలడు.
3. బాపు చిత్రాలు బాగా గీయగలడు.
4. కొందరు బాగా చదుగలరు.
5. సరిత పద్యాలు రాగయుక్తంగా చదువగలదు.

**5. విధ్యర్థక వాక్యాలు –** క్రియ విధ్యర్థకంలో ఉండే వాక్యాలను విధ్యర్థక వాక్యాలు. శ్రోతకు సూచన, సలహా, అవకాశం ఇస్తున్నట్లు చెప్పే వాక్యాలు ఇవి. ఈ వాక్యాలెపుడూ భవిష్యద్బోధకాలుగా ఉంటాయి. ఈ వాక్యంలో కర్త ఏకవచనంలో ఉంటే క్రియ ధాతురూపంలో ఉంటుంది. బహువచనంలో ఉంటే 'అండి' అనే ప్రత్యయం చేరుతుంది.

1. అక్క చెప్పేది విను.
2. మీరు ఇంటికి వెళ్ళండి.
3. నీవు రేపు పరీక్షకు రా.

**6. ఆశీరార్థక వాక్యాలు –** ఆశీస్సును తెలియజేసే వాక్యాలు ఆశీర్వార్థక వాక్యాలు.

1. మీరంతా ఉత్తీర్ణులగుదురు గాక.
2. నీకు మంచి బుద్ధి కలుగు గాక.
3. నీవు నూరేళ్ళు వర్ధిల్లు.
4. క్షేమంగా వెళ్ళి లాభంగా రండి.
5. మీకంతా శుభం కలుగుగాక.

**7. అనుమత్యర్థక వాక్యాలు –** ఈ వాక్యాలలో క్రియ తెలిపే పనిని కర్త అనుమతించడాన్ని తెలుపుతుంటాయి. ధాతువునకు చివర 'ఇచ్చు – వచ్చు' అనే ప్రత్యయాలు చేరడం వల్ల అనుమత్యర్థక వాక్యాలు ఏర్పడతాయి.

1. మీరు తరగతి గదిలోకి రావచ్చు.
2. మీరిక బయటకు వెళ్ళవచ్చు.
3. మీరు పరీక్ష రాయవచ్చు.

**8. హేత్వర్థక వాక్యాలు –** ఒకపని జరగడానికి హేతువును (కారణాన్ని) సూచించే వాక్యాలను హేత్వర్థక వాక్యాలని అందురు. ఈ వాక్యాంతరంలో ' చేత – వలన – అక ' వంటి ప్రత్యయాలు కూడా చేరతాయి.

1. వర్షాలు పడక, పంటలు పండలేదు.
2. ధరలు పెరుగుదల వలన ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు.
3. డబ్బులేనందు వలన జానపదుని చదువు ఆగిపోయింది.
4. జీతాలు చాలక కార్మికులు సమ్మె చేశారు.
5. మేమంతా చదివితేనే ముందుకు వెళ్తాం.
6. అభిషేక్ బడికి సరిగా రాక పరీక్షల్లో తప్పింది.

**9. సంభావనార్థక వాక్యాలు –** సంభావన అంటే ఊహ. సంభావనార్థక వాక్యాలెపుడు భవిష్యద్బోధకాలుగా ఉంటాయి. ఈ వాక్యాలలో ధాతువునకు 'వచ్చు' అనే ప్రత్యయం చేరుతుంది.

1. మామయ్య రేపు ఊరినుండి రావచ్చు.
2. విజయవాడ రాజధాని కావచ్చు.
3. సమావేశం వాయిదా పడవచ్చు.
4. సాయికి మొదటి ర్యాంకు రావచ్చు.
5. వచ్చే సంవత్సరం మెండుగా వర్షాలు పడవచ్చు.

6. మావూరికి మంత్రిగారు రావచ్చు.

**10. నిశ్చయార్థక వాక్యాలు** - ఒక విషయాన్ని, భావాన్ని, అభిప్రాయాన్ని సుస్పష్టంగా ప్రకటించే వాక్యాలు నిశ్చయార్థక వాక్యాలు. ఈ వాక్యాలనే ప్రకటనార్థక వాక్యాలని అందురు.

1. భారతదేశం క్రికెట్ నందు ప్రపంచ కప్ బహుమతి గెలుచుకుంది.
2. శ్రీనివాస్‌కి ఉద్యోగం వచ్చింది.
3. వృద్ధుడు ఎందరో అనాథలను చేరదీశాడు.
4. పార్వతి వ్యాసునికి, శిష్యులకు భోజనం పెట్టింది.

**11. ఆశ్చర్యార్థక వాక్యాలు** - ఆశ్చర్యం, సంతోషం, సంతాపం, బాధ, భయం మొదలైన భావాలను తెలియజేయు వాక్యాలను ఆశ్చర్యార్థక వాక్యాలని అందురు.

1. ఆహాహా ! ఎంత వైపరీత్యము !
2. ఆహా ! ఎంత బాగుందీ !
3. అవును బాబూ ! నిజంగా అతడు అదృష్టవంతుడే !
4. "అదృష్టవంతుడికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు !"
5. ఓహో ! నాకు మొదటి ర్యాంకు వచ్చిందా !
6. అయ్యో ! ఎంత పని జరిగింది.
7. రామాయణం ఎంత బాగుంది !

**12. ప్రార్థనార్థక వాక్యాలు** - ప్రార్థనార్థక క్రియలు ఉండే వాక్యాలు ప్రార్థనార్థక వాక్యాలు. ఈ వాక్యాలకు ముందు "దయచేసి - కాస్త" అనే పదాలు చేరతాయి.

1. దయచేసి మీరు ప్రతిరోజు పత్రికలు చదవండి.
2. దయచేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.
3. కాస్త రోడ్డు మీద జాగ్రత్తగా నడవండి.
4. కాస్త సర్దుకొని కూర్చోండి.
5. కాస్త దయ చూపించండి.

**జాతీయాలు- (ప్రశ్న సంఖ్య - 15, 16, 17)**

జాతీయాలు మూడు ఇస్తారు. వీటిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయాలి.

1. పురిటిలోనే సంధి కొట్టడం - ' పని ప్రారంభించగానే, విఘ్నం కలిగి ఆగిపోవడం ' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
2. కలుపుదీయడం - ' పనికిరాని వాటిని ఏరిపారేయడం ' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
3. గ్రామోద్ధరణ - ' గ్రామాలకు అన్ని సౌకర్యాలు కల్పించడం ' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
4. ఉన్నదంతా ఊడ్చుకుపోవడం - 'ఉన్న ఆస్తి అంతా పోవడం' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
5. శ్రీరామరక్ష - 'ఏ ఆపద, భయం లేకుండా రక్షణ కల్గి ఉన్నారు ' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
6. గీటురాయి - ' కొలబద్ద, ప్రామాణికము ' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
7. రూపుమాపడం - ' శాశ్వితంగా తొలగించడం, నశింపజేయడం' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
8. కారాలు మిరియాలు నూరు - ' మిక్కిలి కోపగించడం, పగసాధించు' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
9. స్వస్తి వాచకం - ' ముగింపు చెప్పడం' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
10. గుండెలు బరువెక్కడం - ' మిక్కిలి బాధతో ఉండడం' అనే అర్థంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.
11. నీరుకారి పోవడం-'ఉన్న ఉత్సాహం పోయి, నిరుత్సాహానికి గురికావడం' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
12. కనువిప్పు - ' అజ్ఞానం తొలగి, జ్ఞానోదయం కలగడం' అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.

13. కాలధర్మం చెందడం – ‘ మరణించడం ’ అనే సందర్భంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.

14. గజ్జెకట్టడం – ‘ ప్రారంభించడం, మొదలు పెట్టడం’ అనే అర్థంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.

15. నిమ్మకు నీరెత్తినట్లు –‘నిరాసక్తంగా ఉండు లేదా స్పందన లేకుండా ఉండు.’ అనే అర్థంలోఈజాతీయాన్ని వాడతారు.

16. అగస్త్యభ్రాత – ‘ పేరు, ప్రఖ్యాతలు లేనివారు ’ అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

17. కబంధ హస్తాలు – ‘ అతని చేతిలో చిక్కితే తప్పించుకోవడం ఎవరితరం కాదు.’ అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.

18. సుగ్రీవాజ్ఞ – ‘ భయంకరమైన మీరరాని ఆజ్ఞ ’ అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.

19. గతజల సేతుబంధనం – ‘ పోయిన నీటికై అడ్డుకట్ట వేయడం’ అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

20. భగీరథ ప్రయత్నం – ‘ అమోఘమైన కార్యదీక్ష ’ అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

21. అగ్రతాంబూలం – ‘ అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ’ అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

22. రామరాజ్యం – ‘ శత్రువులు లేక సుఖ ప్రదమైనది. ’ అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.

**సొంతవాక్యాలు –** **(ప్రశ్న సంఖ్య – 18, 19, 20)**

పదబంధాలు, జాతీయాలు, నుడికారాలు వీటిలో ఏవైన మూడు ఇచ్చి, వాక్య ప్రయోగం చేయమని ఇస్తారు. అనగా ఆ పదం వచ్చేట్టుగా ఓ సొంత వాక్యంను తయారుచేయడం.

1. కడుపులు మాడ్చుకొను – నా తల్లిదండ్రులు కడుపులు మాడ్చుకొని నన్ను చదివించారు.
2. పురిటిలోనే సంధి కొట్టడం – డబ్బులేక పోవడంతో మన రాజధాని నిర్మాణం పురిటిలోనే సంధి గొట్టింది.
3. గ్రామోద్ధరణ – ప్రభుత్వాలు గ్రామోద్ధరణకు పాటుపడాలి.
4. గీటురాయి – విద్యార్థుల ప్రతిభకు పరీక్షలే గీటురాళ్ళు.
5. కనువిప్పు – గురువుగారి ఉపదేశంతో నాకు కనువిప్పు కలిగింది.
6. అగ్రతాంబూలం – ఉద్యోగాలలో తెలివిగల వారికే అగ్రతాంబూలం.
7. ఆయత్తమవు – విద్యార్థులందరూ పరీక్షలకు ఆయత్తమవుతున్నారు.